www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
21.03.2024
సంపుటి:2 సంచిక:159

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



## రాజకీయాల్లో కొందరిని రిపీటెడ్ గా
# లాంచ్ చేయాల్సి వస్తోంది

- మూడోసారి పవర్ మాదే
- ప్రపంచం వేగంగా దూసుకుపోతోంది
- స్టార్టప్ ఇండియాతో యూత్ సత్తా చాటుతున్నారు
- ప్రధాని నరేంద్ర మోడీ..రాహుల్ గాంధీకి చురకలు


**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఒక వెంచర్ పని చేయకపోతే ఇతర మార్గాల్లోకి వెళ్లే స్టార్టప్‌ల మాదిరిగా కాకుండా.. రాజకీయాల్లో కొందరిని రిపీటెడ్‌గా లాంచ్ చేయాల్సిన అవసరం ఉంటుందని రాహుల్‌ని ఉద్దేశిస్తూ సెటైర్లు వేశారు. స్టార్టప్ మహా కుంభ్‌లో

..మిగతా 2 లో

# సీన్ రివర్స్!

## మొన్నటి వరకు 'కారు' లో ఓవర్ క్రౌడ్



- నేడు క్రమంగా ఖాళీ అవుతున్న ఉద్యమ పార్టీ
- చెప్పకుండానే సైలెంట్‌గా జారుకుంటున్న లీడర్లు
- ఎంపీ ఎన్నికల వేళ బీఆర్ఎస్‌లో జోష్ నిల్
- అసలు గులాబి పార్టీ బాస్ కు ఏమైంది.. ?
- కేసీఆర్‌కు ఎన్నడూ ఎరగని ఎదురు దెబ్బలు
- క్యాడర్‌ను ఎలా కాపాడుకుంటారని చర్చ?

*తెలంగాణ సాధనలో ముందు భాగంలో నిలిచిన ఉద్యమ గులాబీ పార్టీకి ఏమైంది..? లోక్‌సభ ఎన్నికల వేళ నేతల్లో కారు కదలలేని పరిస్థితుల్లో ఎందుకు ఉంది. ఇంజిన్‌లో జోష్ ఎందుకు తగ్గింది..? రాష్ట్రంలో ఈ విషయం ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది. ఇప్పటివరకు బీఆర్ఎస్ చీఫ్‌కేసీఆర్ 11 మంది లోక్‌సభ అభ్యర్థులను ప్రకటించారు. అయితే.. క్షేత్రస్థాయి పరిస్థితుల కారణంగా ప్రచారంలో దూకుడు కనిపించడం లేదు. ఆయా నియోజకవర్గాల్లో పరిస్థితులపై ముఖ్యనేతల సమీక్షలు చేస్తున్నా, కొంత స్తబ్దత అయితే కనిపిస్తోంది. దీన్ని అధిగమించేందుకు అధినేత కేసీఆర్ ఎలాంటి దిశానిర్దేశం చేస్తారు అనేదే కీలకం. డబుల్ డిజిట్ సీట్లు టార్గెట్‌గా పెట్టుకున్నందున.. లోక్‌సభ స్థానాల వారీగా ఎక్కడ ఎలాంటి వ్యూహం అమలు చేస్తారు.. క్యాడర్ చేజారిపోకుండా ఎలాంటి భరోసా ఇస్తారు అనేదీ చర్చనీయాంశమైంది.*

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

14 ఏండ్ల ఉద్యమం, పదేండ్ల అధికారం.. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వాలు, పోలీసులు ఎంత నిర్బంధం చేసిన ఎదుర్కొని పార్టీని ముందుకు నడిపించిన కేసీఆర్‌కు ప్రస్తుతం ఎప్పుడూ లేని కష్టాలు ఎదురవుతున్నాయి. 2014లో అధికారంలోకి రాగానే కారు డోర్లు బార్లా తెరిచారు కేసీఆర్. కెపాసిటీకి మించి వరదలా వలసలు వచ్చి పార్టీలో చేరిపోయాయి. ఇక 2018 ఎన్నికల తర్వాత రికార్డు మెజారిటీ సాధించిన మళ్లీ చేరికలను ప్రోత్సహించారు. కొన్ని నియోజకవర్గాల్లో గెలిచిన ఎమ్మెల్యేలతో పాటు ఓడిన ప్రత్యర్థి, మూడో స్థానంలో నిలిచిన అభ్యర్థి కూడా గులాబీ కండువాలు కప్పుకున్నారు. దీంతో తెలంగాణలో తిరుగులేని పార్టీ అంటూ ప్రచారం చేసుకుంది బీఆర్ఎస్.

2019 పార్లమెంటు సీట్లలో కూడా 11 స్థానాలను గెలుపొందింది. మరోవైపు జాతీయ పార్టీగా మారేందుకు వ్యూహాలను రచించుకుంది. ఏకంగా పార్టీ పేరును కూడా మార్చుకున్నారు కేసీఆర్. కానీ ఇప్పుడు సీన్ రివర్స్. మొన్నటివరకు ఓవర్ క్రౌడ్‌తో ఉన్న కారు ఖాళీ అవుతుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఒక్కొక్కరుగా కారు దిగి సైలెంట్‌గా వెళ్లిపోతున్నారు. పార్లమెంటు ఎన్నికల ముందు ఐదుగురు సిట్టింగ్ ఎంపీలు పార్టీని వేయడం బీఆర్ఎస్‌కు పెద్ద దెబ్బగా భావిస్తున్నారు రాజకీయ విశ్లేషకులు.

పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ నేత, నాగర్ కర్నూల్ ఎంపీ రాములు, చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ కాంగ్రెస్, బీజేపీ పార్టీల్లోకి మారిపోయారు. ఇక ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఇప్పటికే జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్‌తో సహా, నలుగురు కార్పొరేటర్లు కాంగ్రెస్ లోకి వెళ్లిపోయారు. ఇప్పటికే వరుసగా ఒక్కొక్కరుగా ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఇంకా పార్టీని వీడే నేతల సంఖ్య పెరుగుతుందని అంచనాలు ఉన్నాయట.

ఒకవైపు పార్టీ బలహీనపడుతుంటే మరోవైపు కేసుల పేరుతో మరో తలనొప్పి మొదలైంది కేసీఆర్‌కు. ఢిల్లీ లిక్కర్ కేసులో పార్టీ నేత, కూతురు కవితను అరెస్ట్ చేయడం మరో దెబ్బ. ఇంకోవైపు రాష్ట్రంలో మాజీ మంత్రి మల్లారెడ్డితో సహా ఎమ్మెల్యేలు, పలువురు బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ ప్రభుత్వం రకరకాలుగా దాడి చేస్తోంది. ఇది కూడా


..మిగతా 2 లో



# క్వింటాల్ వడ్లు 3 వేలకు కొనాలె

- మద్దతు ధర ఇవ్వకుంటే మిల్లులు సీజ్
- రైతులకు అన్యాయం జరిగితే సహించం
- అవసరమైతే ప్రభుత్వమే వడ్లు కొంటది
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రకటన

..మిగతా 2 లో




# ఫోన్ చెక్ చేసి ప్రశ్నలు

- లిక్కర్ స్కామ్ కూపీ లాగుతున్న ఈడీ అధికారులు
- ఈడీ రాజ్యాంగవిరుద్ధంగా
- అరెస్ట్ చేశారంటూ కవిత ఆరోపణలు
- బీఆర్ఎస్, బీజేపీ పొత్తు లేదనే ఎంక్వైరీ
- సీజేఐ ధర్మాసనం ముందు కవిత లేఖ

..మిగతా 2 లో

# రేవంత్.. రైతుల కష్టాలు పట్టవా?

- ఎప్పుడూ ఢిల్లీకి వెళ్లడమేనా? నీ పని
- రైతులపై కనికరం లేదా?
- సీట్ల, ఓట్ల పంచాయితీ మాత్రమే కావాలా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రైతు కన్నీరు పెట్టుకుంటున్న వీడియో పోస్ట్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలకు పంటలు దెబ్బ తింటున్నా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఈ మేరకు సీఎం రేవంత్‌కు రెడ్డి ప్రశ్నలు సంధిస్తూ ట్వీట్ చేశారు. రైతులంటే చిన్నచూపు ఎందుకంటూ సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు కేటీఆర్. నిన్నటి వరకు పంటలు ఎండుతున్నా పట్టించుకోలేదని.. ఇవాళ వడగండ్ల వానకు పంటల దెబ్బతీసినా పట్టించుకోలేదన్నారు. ఢిల్లీ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు తప్ప.. గల్లీలో రైతుల కన్నీళ్లు కనిపించవా..? అన్నదాతల ఆర్థనాదాలు వినిపించవా..? అంటూ ట్వీట్ చేశారు. ఎన్నికల గోల తప్ప.. రైతులపై కనికరం లేదా అంటూ సీఎంను ప్రశ్నించారు. సీట్ల, ఓట్ల పంచాయితీ తప్ప.. అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఆదుకోరా..? అంటూ ప్రశ్నలు సంధించారు కేటీఆర్. ప్రజా పాలన అంటే.. 24/7 ఫక్తు రాజకీయమేనా.. పార్టీ ఫిరాయింపులపై ఉన్న దృష్టి.. పంటనష్టంపై లేదెందుకని అడిగారు కేటీఆర్. దెబ్బతిన్న పంటలను పరిశీలించే తీరిక లేదా అన్నారు. ఈ ట్వీట్‌కు అనుబంధంగా పంట నష్టపోయి కన్నీరు పెట్టుకున్న ఓ రైతు వీడియోను పోస్టు చేశారు కేటీఆర్

**కేటీఆర్ ట్వీట్ పూర్తి ట్వీట్ ఇదే**

'ముఖ్యమంత్రి గారు.. రైతులంటే.. మీకు ఎందుకింత చిన్నచూపు..? నిన్న.. పంటలు ఎండుతున్నా పట్టించుకోలేదు. నేడు.. వడగండ్లు ముంచెత్తినా కన్నెత్తి చూడటంలేదు.. ఢిల్లీ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు తప్ప.. గల్లీలో రైతుల కన్నీళ్లు కనిపించవా...? అన్నదాతల ఆర్థనాదాలు వినిపించవా..?? ఎన్నికల గోల తప్ప.. ఎన్నో కష్టాలు పడుతున్న రైతులపై కనికరం లేదా..? సీట్లు.. ఓట్లు.. పంచాయతీ తప్ప.. అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఆదుకోరా..?? ప్రజా పాలన అంటే.. 24/7 ఫక్తు రాజకీయమేనా..? పార్టీ ఫిరాయింపులపై ఉన్న దృష్టి.. పంటనష్టంపై లేదెందుకు ?? పాడైపోయిన పంటలను పరిశీలించే తీరిక లేదా ?హైకమాండ్ చుట్టూ చక్కర్లు కొట్టీ కొట్టీ.. రైతుల సమస్యలు వినే ఓపిక లేదా ? పచ్చని పైర్లు ఎండుతున్నా.. సాగునీరు ఇవ్వడం చేతకాలేదు..! ఇప్పుడు.. నష్టపోయిన పంటలకు.. పరిహారం ఇవ్వాలన్న మనసు రావడం లేదా..? గుర్తు పెట్టుకోండి..!! ఎద్దేడ్సిన ఎవుసం..! రైతేడ్సిన "రాజ్యం బాగుండదు.." !! అన్నదాతలకు జరుగుతున్న అన్యాయంపై.. భారత "రైతు" సమితి.. పోరాడుతూనే ఉంటది..! జై కిసాన్.. జై తెలంగాణ' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు



వైద్యారోగ్య శాఖలో ..

# 5,348 పోస్టుల భర్తీకి పచ్చజెండా

- ఉత్తర్వులు జారీ చేసిన ఆర్థిక శాఖ

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణలోని ఉద్యోగార్థులకు మరో గుడ్‌న్యూస్ వచ్చింది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో 5,348 పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వైద్య ఆరోగ్య సర్వీసుల నియామక బోర్డు ద్వారా ఐపీఎం, ఈఎంఈ, వైద్య విధాన పరిషత్ విభాగాల్లో ఈ ఉద్యోగాలు భర్తీ కానున్నాయి. త్వరలో పూర్తి నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్యశాఖలో భారీ మొత్తంలో ఖాళీలను భర్తీకి అనుమతిస్తూ ఆర్థిక శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసిన క్రమంలో.. వాటిలో

..మిగతా 2 లో



# తెలంగాణలో పాలిసెట్ వాయిదా

- మే 17న జరగాల్సిన పరీక్ష 24 న నిర్వహిస్తాం
- స్టేట్‌టెక్నికల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ పుల్లయ్య

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణలో పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (పాలిసెట్) వాయిదా పడింది. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పరీక్షను వాయిదా

..మిగతా 2 లో

# నా ఫోన్ ట్యాపింగ్ చేసిన్రు..

- కాల్ రికార్డు చేసి ప్రతిపక్ష ఎమ్మెల్యేకు పంపిన్రు
- హనుమ కొండ ఆర్డీవోపై సీఎస్‌కు కంప్లైంట్ చేసిన..
- త్వరలో చర్యలు తీసుకుంటామని చెప్పిన్రు..
- 'ఈటల'కు బండి సంజయ్ కి పడదు
- బీసీ శాఖ మంత్రి పొన్నం సంచలన వ్యాఖ్యలు



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

నా ఫోన్‌ట్యాపింగ్‌చేశారని హనుమకొండ ఆర్డీవో మీద చీఫ్ సెక్రటరీకి కంప్లైంట్‌చేశానని, చీఫ్ సెక్రటరీ చర్యలు తీసుకుంటారని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆయన గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడారు. బీజేపీ నేతలు 'ఈటల'కు.. బండి సంజయ్ కి పడదని తెలంగాణలో బీఆర్ఎస్ ఔట్ అని, కాంగ్రెస్, బీజేపీ మధ్యనే పార్లమెంట్ ఫైట్ అన్నారు. అధ్యక్ష పదవి నుంచి ఎందుకు తొలగించిందో ..? బండి సంజయ్ చెప్పాలన్నారు. బండి సంజయ్ పై అవినీతి ఆరోపణలు.. కరీంనగర్ నుంచి ఇప్పటి వరకు ఎవరికి అలాంటి పేరు రాలేదన్నారు. ముందు కరీంనగర్ ప్రజలకు ఏం చేశావో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ కి గంగుల కమలాకర్ కి ఎంత సాన్నిహిత్యం ఉందో అందరికీ తెలుసన్నారు. వర్షాలు పడాల్సింది సెప్టెంబర్ లో అప్పుడు అధికారంలో ఉంది బీఆర్ఎస్ అన్నారు. మేము అధికారం లోకి వచ్చింది డిసెంబర్ లో అది వర్షాకాలం కాదన్నారు. అయినా దానికి బాధ్యులు వాళ్లను మేమనట్లేదన్నారు. పంట నష్టం గురుంచి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ఆస్కార్ అవార్డు పొందాలంటే

..మిగతా 2 లో



..మిగతా 2 లో

## తెలంగాణ గవర్నర్‌గా..
# సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం

- ప్రమాణం చేయించిన చీఫ్‌జస్టిస్‌లోక్‌ఆరాధే
- హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, గవర్నర్‌తో ప్రత్యేక భేటీ
- రాష్ట్ర స్థితిగతులు, గవర్నర్‌కోటా ఎమ్మెల్సీ అంశాలపై చర్చ



# తెలంగాణ గవర్నర్‌గా.. సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ భవన్‌లో రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ లోక్ ఆరాధే ఆయనతో ప్రమాణం చేయించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సహా హర్యానా గవర్నర్ దత్తాత్రేయ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రస్తుత జార్ఖండ్‌గవర్నర్‌గా కొనసాగుతోన్న రాధాకృష్ణన్ నేటి నుంచి తెలంగాణకు ఇన్‌చార్జి గవర్నర్‌గా అదనపు బాధ్యతల్లో కొనసాగనున్నారు. తమిళిసై సౌందరరాజన్ ఇటీవల తెలంగాణ గవర్నర్ పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనను కొత్త ఇన్‌చార్జి గవర్నర్‌గా నియమించారు. ప్రమాణ స్వీకారం అనంతరం గవర్నర్ రాధాకృష్ణన్ తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అంశాలు, రాష్ట్రస్థితిగతులపై కొత్త గవర్నర్ రాధాకృష్ణన్‌కు సీఎం రేవంత్ వివరించారు.

కాగా రాధాకృష్ణన్ తమిళనాడు బీజేపీలో సీనియర్ నేత. గతంలో ఆ రాష్ట్రానికి బీజేపీ చీఫ్‌గా, కేరళ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జిగా పలు కీలక పదవుల్లో పని చేశారు. తమిళనాడులోని కోయంబత్తూరు లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ తరపున పోటీ చేసి 2 సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. 2023 ఫిబ్రవరి 18 నుంచి ఆయన ఝార్ఖండ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఝార్ఖండ్‌తో పాటు తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ రెండు చోట్లా పూర్తిస్థాయి గవర్నర్లను నియమించేంత వరకూ సీపీ రాధాకృష్ణన్ బాధ్యతలు నిర్వర్తిస్తారని బుధవారం రాష్ట్రపతి కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది. కాగా తెలంగాణకు గవర్నర్లుగా పనిచేసిన ఈఎస్ఎల్‌నరసింహన్, తమిళిసై సౌందరరాజన్‌తో పాటు సీపీ రాధాకృష్ణన్ ఈ ముగ్గురూ తమిళనాడుకు చెందిన వారే కావడం విశేషం.

# వైద్యారోగ్య శాఖలో 5,348 పోస్టుల భర్తీకి పచ్చజెండా

**మొదటిపేజీ తరువాయి**

బోధనా సిబ్బందిని నియమించేందుకు వైద్యారోగ్య సిద్ధమైంది. మెడికల్ కాలేజీల్లోని ప్రొఫెసర్లు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెంట్లు ఇలా అన్ని కలిపి ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. వైద్యారోగ్య శాఖలో 5348 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతిచ్చింది. పబ్లిక్ హెల్త్, ఆయుష్, డ్రగ్ కంట్రోల్, ఐపీఎం, డీఎంఈ, వైద్య విధాన పరిషత్ విభాగాల్లో ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రిలో ఉద్యోగాల భర్తీకి కూడా ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. వైద్యారోగ్య సర్వీసు నియామక బోర్డు ద్వారా ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు.

ఈ మేరకు ఈ నెల 16నే ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శి జీవో విడుదల చేశారు. ప్రజారోగ్యం, ఆయుష్, డీసీఏ, ఐపీఎం, డీఎంఈ, వైద్య విధాన పరిషత్, ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు అనుమతులు జారీ చేశారు. వైద్యారోగ్య సర్వీసుల నియామక బోర్డు ద్వారా నేరుగా ఉద్యోగాల భర్తీ చేపట్టాలని సూచించారు. ఇందుకోసం స్థానికత ఆధారంగా ఉన్న ఖాళీలు, రోస్టర్ పాయింట్లు, అర్హతకు సంబంధించిన వివరాలను ఆయా విభాగాల అధిపతుల నుంచి తీసుకోవాలని చెప్పారు. ఆయా వివరాల ఆధారంగా నోటిఫికేషన్ ఇచ్చి నేరుగా ఖాళీలను భర్తీ చేయాలని తెలిపారు.

# ఫోన్ చెక్ చేసి ప్రశ్నలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

నాలుగో రోజు ముగిసిన కవిత ఈడీ విచారణ ముగిసింది. కవిత పీఏలు రాజేష్, రోహిత్‌లను ఈడీ అధికారులు విచారించారు. కవిత అరెస్టు సమయంలో పీఏల ఫోన్లను అధికారులు సీజ్ చేశారు. ఫోన్‌లో లాక్ తీయించి అందులోని సమాచారం ఆధారంగా ఈడీ ప్రశ్నలు సంధించింది. రాత్రి 7 గంటలకు కవితను కేటీఆర్, న్యాయవాది మోహిత్ రావ్ కలిశారు. కాగా, ఢిల్లీ మద్యం విధానం కుంభకోణం కేసులో తనను అరెస్టు చేయడంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించిందంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. తన తండ్రి తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కేంద్రంలో అధికార పార్టీతో పొత్తు లేని కారణంగానే తనపై తప్పుడు ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్‌లో ఇప్పటివరకూ తన పేరు చేర్చలేదని, అదేవిధంగా చార్జిషీటులోనూ తన పేరు లేదన్నారు. ఆగస్టు 22, 2022న ఈడీ దర్యాప్తు ప్రారంభించిందని, ఆ సమయంలో చందన్ రెడ్డి అనే వ్యక్తిపై పరుషంగా ప్రవర్తించిన విషయాన్ని పిటిషన్‌లో ప్రస్తావించారు. ఈడీ ప్రాసిక్యూషన్ ఫిర్యాదులో కూడా తనను నిందితురాలిగా పేర్కొనలేదన్నారు. సీబీఐ విచారణ సమయంలో బుచ్చిబాబు తప్పుడు వాంగ్మూలాలు ఇచ్చారన్నారు. ఈడీ తనకు మార్చి 7, 2023న సమన్లు జారీ చేసిందని, తన హక్కులకు భంగం కలిగించేలా ప్రవర్తించొద్దని కోరానన్నారు. అదే సమయంలో నిందితుల్లో ఒకరైన అరుణ్ రామచంద్ర పిళ్లై తొలుత తాను చేసిన ప్రకటనలను ఉపసంహరించుకున్నట్లు పేర్కొన్నారని పిటిషన్‌లో తెలిపారు. కాగా, ఈ పిటిషన్‌పై త్వరగా విచారణ చేపట్టాలని కవిత తరఫు న్యాయవాదులు మంగళవారం సీజేఐ ధర్మాసనం ముందు లెటర్ రూపంలో విజ్ఞప్తి చేశారు.

# నా ఫోన్ ట్యాఫింగ్ చేసిన్రు..

**మొదటిపేజీ తరువాయి**

ఎంత తాపత్రయం పడుతారో.. నటనలో బండి సంజయ్ అంత తాపత్రయం పడుతున్నారని వ్యంగాస్త్రం వేశారు.కారణం లేకుండా నా మీద అభాండం వేశాడని మండిపడ్డారు. అందుకే నేను సజీవ దహనం కి సిద్ధం అన్నానని తెలిపారు. నిరూపించలేక పోయారు కాబట్టే సైలెంట్ గా ఉన్నారని మండిపడ్డారు. బండి సంజయ్ అవినీతి పరుడు కాదని కిషన్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీ, ప్రభుత్వానికి మధ్య గ్యాప్ గురించి పార్టీ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ చూసుకుంటారని తెలిపారు. హైదరాబాద్ నగర తాగు నీటి అవసరాలకు సింగూర్ నుంచి 18 శాతం, గోదావరి నుంచి 35 శాతం కృష్ణా నుంచి 45 శాతం ,ఉస్మాన్ సాగర్ నుంచి 4 శాతం నీటిని వాడుతున్నామని క్లారిటీ ఇచ్చారు. నాగార్జున సాగర్ లో 510 అడుగుల నీళ్లు ఉన్నవి, అవసరమైతే బూస్టర్ పైప్ ల ద్వారా వాటర్ తరలిస్తామన్నారు. ఎల్లం పల్లి నుంచి కూడా 3 టీఎంసీలు హైదరాబాద్ నగరానికి తరలిస్తున్నామని తెలిపారు. ప్రకృతి కరువు ఎదుర్కోవడానికి ప్రతి పక్షాలు సహకరించాలని, పోయిన సెప్టెంబర్ లో పడాల్సిన వర్షాలు పడలేదని అన్నారు. 2022- 23 వెదర్ రిపోర్ట్ ప్రజలకు తెలియజేస్తామన్నారు.

# సీన్ రివర్స్!

**మొదటిపేజీ తరువాయి**

ఇబ్బందిగా మారిందట. 24 ఏళ్ల భారత రాష్ట్ర సమితికి అన్ని వైపులా ఎదురు దెబ్బలే కనిపిస్తున్నాయట. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ డబుల్ డిజిట్ సీట్లు గెలవాలని లక్ష్యంగా పెట్టుకుంటే..రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ 14 స్థానాలు గెలుస్తామని.. అందుకు తగ్గట్లుగా వ్యూహాలు రచిస్తూ దూసుకెళ్తోంది. అయితే బీఆర్ఎస్ పార్టీలో మాత్రం ఆ జోష్ కనిపించట్లేదు. గతంలో టికెట్ల కోసం పార్టీలో పోటాపోటీ ఉండేది. కానీ ఇప్పుడు టికెట్ ఇస్తామన్నా పోటీ చేసేందుకు నేతలు సిద్ధంగా లేరు. ఇప్పటివరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 11 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. కేంద్రం ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ కూడా విడుదల చేసింది. కానీ ఫీల్డ్‌లో మాత్రం పరిస్థితులు అనకూలంగా లేకపోవడంతో అభ్యర్థులు కూడా అంతగా ప్రచారంలో కనిపించడం లేదు.

# కాంగ్రెస్ పాలనను ఓర్వలేకపోతున్రు

- మల్కాజ్‌గిరిలో బీజేపీ, బీఆర్ఎస్ మిలాఖత్
- పార్లమెంట్‌ఎన్నికల తర్వాత ఆ పార్టీలు ఖాళీ
- సీఎం రేవంత్‌పై 'ఈటల' వ్యాఖ్యలు అర్థరహితం
- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఫైర్

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**




కాంగ్రెస్ పాలన చూసి బీజేపీ, బీఆర్ఎస్ లు ఓర్వలేకపోతున్నాయని ప్రభుత్వ విప్‌బీర్ల ఐలయ్య విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీలు తల దించుకునేలా బీజేపీ నాయకుడు ఈటల రాజేందర్ మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. మల్కాజిగిరిలో ఈటల గెలవడానికి బీజేపీ బీఆర్ఎస్‌తో చీకటి ఒప్పందం చేసుకుందని, సీఎం రేవంత్ రెడ్డిపై ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈటల గెలవడానికి మల్కాజ్‌గిరిలో బీఆర్ఎస్ డమ్మీ అభ్యర్థిని నిలబెట్టిందని ఆయన వ్యాఖ్యానించారు. 'ఈటల' గెలుపు కోసం కేసీఆర్ తురుము ఖాన్ అంటూ పొగుడుతున్నారని, ఫోన్ ట్యాపింగ్ చేసింది బీజేపీ, బీఆర్ఎస్‌లు కాదా అని ఆయన ప్రశ్నించారు.

**'ఫోన్ ట్యాపింగ్ లకు కాంగ్రెస్ వ్యతిరేకం..**

'ఫోన్ ట్యాపింగ్ ల సంస్కృతి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలది.. మా పార్టీ సంస్కృతి కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన విధానాలను బీజేపీ, బీఆర్ఎస్ లు జీర్ణించుకోలేకపోతున్నాయి.. మల్కాజిగిరి లో బీజేపీ, బీఆర్ఎస్ లు కాంగ్రెస్‌ను ఓడించేందుకు ఒక్కటవుతున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ లు చౌక బారు రాజకీయాలు మానుకోవాలి. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ లకు డిపాజిట్లు కూడా రావు.. మత చిచ్చు పెట్టి ఓట్లు దండుకోవాలని బీజేపీ చూస్తోంది.. బీజేపీ, బీఆర్ఎస్ ల చీకటి ఒప్పందాలు ప్రజలు చూస్తున్నారు. రేవంత్ రెడ్డిపై చిల్లర మల్లర వ్యాఖ్యలు చేస్తున్నారు.. గతంలో గడీల పాలన ఉంటే నేడు ప్రజా పాలన కొనసాగుతోంది. ప్రజా పాలన చూసి మిగతా పార్టీ వాళ్లు కాంగ్రెస్ లోకి వస్తున్నారు.. ఎంపీ ఎలక్షన్ తరువాత బీజేపీ, బీఆర్ ఎస్ ఖాళీ కావడం ఖాయం. సర్వేల ఆధారంగానే కాంగ్రెస్ హైకమాండ్‌టికెట్ల కేటాయిస్తోంది. దేశంలో ఏ ముఖ్యమంత్రి అయిన ప్రత్యేక చాపర్ కొన్నారా..? వంద కోట్లతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌చాపర్ ఎట్లా కొన్నారు..? కార్పొరేషన్ పదవులలో బీసీలకు ఎలాంటి అన్యాయం జరగలేదు.. అన్నిసామాజిక వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది..' అని బీర్ల ఐలయ్య అన్నారు.



# డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలను అణచివేస్తాం

- 'రాచకొండ' సీపీ తరుణ్ జోషి
- యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని పిలుపు

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

రాచకొండ కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్ రవాణా, వినియోగం మీద ఉక్కు పాదం మోపుతామని సీపీ తరుణ్ జోషి పేర్కొన్నారు. బుధవారం నేరెడ్ మెట్‌లోని రాచకొండ ఆఫీస్‌లో నిషేధిత డ్రగ్స్ కేసుల దర్యాప్తులో అనుసరించాల్సిన విధానాల మీద రాచకొండ పోలీసు సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. హాజరైన కమిషనర్‌జోషి మాట్లాడుతూ.. నిషేధిత మత్తు పదార్థాల వాడకం అనేది సమాజానికి పట్టిన చీడపురుగు లాంటిదని, డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని కమిషనర్ పేర్కొన్నారు. తెలిసీ తెలియక మత్తు పదార్థాల బారిన పడడం వల్ల యువత యొక్క బంగారు భవిష్యత్ నాశనమవుతోందని, యువత శారీరక మానసిక ఆరోగ్యాన్ని మత్తు పదార్థాలు విచ్ఛిన్నం చేస్తున్నాయని కమిషనర్ అన్నారు. నిషేధిత డ్రగ్స్ వాడడం వల్ల ఎన్నో రోడ్డు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని, కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయని పేర్కొన్నారు. నిషేధిత డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల స్టూడెంట్లు ఆకర్షితులు కావొద్దని సూచించారు. పలు రకాల సామాజిక మాధ్యమాలు, సినిమాల లాంటి వాటిలో చూసి డ్రగ్స్ వాడడం పట్ల ఆకర్షణకు లోనై పిల్లలు తమ జీవితం నాశనం చేసుకోకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

శిక్షణలో నేర్పించే అంశాలను క్షుణ్ణంగా నేర్చుకోవాలని, ఎన్డీపీఎస్ చట్టం అమలు తీరు పట్ల దర్యాప్తు అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డ్రగ్స్ సరఫరా చేసే ముఠాల మీద కేసులు నమోదు చేయాలని, ఎన్డీపీఎస్‌చట్టం 1985 ప్రకారం దర్యాప్తు విధానాలను పాటించాలని, నేరస్తులకు గరిష్ఠ స్థాయి శిక్ష పడేలా చూడాలని అన్నారు. నిషేధిత డ్రగ్స్ సరఫరా చేసే ముఠాల వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ కూడా ప్రమాదంలో పడుతోందని, డ్రగ్స్ సరఫరా వల్ల వచ్చే డబ్బు అంతిమంగా తీవ్రవాదానికి సహాయం చేస్తూ , దేశ అంతర్గత భద్రతను సవాలు చేస్తోందని పేర్కొన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్ రవాణా మరియు వినియోగం అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ క్రైమ్ అరవింద్ బాబు, కస్టమ్స్ అండ్ ఎక్సైజ్ అప్పిలేట్ ట్రిబ్యునల్ ప్రతినిధి రంగనాథం, ఏసిపి సీసీఆర్బి రమేష్, ఐటీ సెల్ ఏసిపి నరేందర్ గౌడ్, ఇన్స్పెక్టర్లు, వివిధ రాచకొండ స్టేషన్ రైటర్లు అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పాలిసెట్ వాయిదా

**మొదటిపేజీ తరువాయి**

వేస్తున్నట్లు విద్యాశాఖ వెల్లడించింది. షెడ్యూల్ ప్రకారం మే 17న పాలిసెట్ పరీక్ష జరగాల్సి ఉండగా.. మే 24న నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు రాష్ట్ర సాంకేతిక విద్యా, శిక్షణా మండలి కార్యదర్శి ఎ.పుల్లయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలు ఏడు దశల్లో నిర్వహించనున్నారు.. తెలంగాణలో నాలుగో విడతలో మే 13న ఎన్నికలు జరుగనున్నాయి. అదే రోజు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి కూడా పోలింగ్ జరగనుంది. ఏప్రిల్ 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం కొనసాగనుంది. 26న నామినేషన్ల పరిశీలన, 29 వరకు ఉపసంహరణకు గడువు ఇచ్చింది. జూన్ 4న ఫలితాలు విడుదల కానున్నాయి.

# రాజకీయాల్లో కొందరిని రిపీటెడ్ గా లాంచ్ చేయాల్సి వస్తోంది



**మొదటిపేజీ తరువాయి**

ఆయన మాట్లాడుతూ.. స్టార్టప్‌లను చాలామంది ప్రారంభిస్తారని, రాజకీయాల్లో ఆ సంఖ్య చాలా ఎక్కువగా ఉందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఒక వెంచర్ పని చేయకపోతే ఇతర మార్గాల్లోకి వెళ్లే స్టార్టప్‌ల మాదిరిగా కాకుండా.. రాజకీయాల్లో కొందరిని రిపీటెడ్‌గా లాంచ్ చేయాల్సిన అవసరం ఉంటుందని రాహుల్‌ని ఉద్దేశిస్తూ సెటైర్లు వేశారు. స్టార్టప్ మహాకుంభ్‌లో ఆయన మాట్లాడుతూ.. స్టార్టప్‌లను చాలామంది ప్రారంభిస్తారని, రాజకీయాల్లో ఆ సంఖ్య చాలా ఎక్కువగా ఉందని అన్నారు. కొందరినైతే పదేపదే లాంచ్ చేయక తప్పదంటూ.. రాహుల్ పేరు ప్రస్తావించకుండా ఎద్దేవా చేశారు. తాము మూడోసారి తప్పకుండా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేసిన ప్రధాని మోదీ.. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఆర్థిక సంవత్సరానికి పూర్తిస్థాయి బడ్జెట్‌ను సమర్పిస్తామని స్పష్టం చేశారు. 2014లో మన దేశంలో 100 కంటే తక్కువ స్టార్టప్‌లు ఉండేవని.. కానీ ఇప్పుడు 1.25 లక్షల రిజిస్టర్డ్ స్టార్టప్‌లు ఉన్నాయని, 12 లక్షల మంది యువత నేరుగా వాటితో అనుబంధం కలిగి ఉన్నారని ఆయన చెప్పారు. ఈ రోజు భారత దేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ ఎకో సిస్టమ్‌గా అవతరించిందని, మన వద్ద 100కు పైగా యునికార్న్‌లు ఉన్నాయని పేర్కొన్నారు. ఇండియన్ స్టార్టప్స్ 12వేల కంటే ఎక్కువ పేటెంట్లను దాఖలు చేశాయని.. అయితే పేటెంట్ల ప్రాముఖ్యతను గ్రహించని వారు ఇంకా చాలామంది ఉన్నారని తెలిపారు. ప్రపంచం వేగంగా దూసుకుపోతున్న తరుణంలో.. పేటెంట్‌ల కోసం దాఖలు చేయాలని పారిశ్రామికవేత్తలను, ఆవిష్కర్తలను సూచించారు. ఒకప్పుడు చదువుకుంటే ఉద్యోగం వచ్చేదని, ప్రభుత్వ ఉద్యోగం ఉంటే స్థిరపడొచ్చని అనుకునేవారని.. కానీ ఇప్పుడు ఆ మైండ్‌సెట్ పూర్తిగా మారిపోయిందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. ఇంతకుముందు ఆవిష్కర్తలు నిధుల గురించి ఆందోళన చెందేవారని, ఫైనాన్సింగ్ ఉన్నవారు మాత్రమే వ్యాపారం చేయగలరని నమ్మేవారని, కానీ స్టార్టప్ సంస్కృతి ఆ ఆలోచనా విధానాన్ని విచ్ఛిన్నం చేసిందని చెప్పారు. స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా వంటి కార్యక్రమాలతో దేశ యువత తమ సత్తా నిరూపిస్తోందని అన్నారు. నేడు ఇండియన్ స్టార్టప్స్ 'స్పేస్' వంటి ఫ్రాంటియర్స్‌లోనూ తమ పనితనం చాటుతున్నాయని, ఇప్పటికే కొన్ని స్టార్టప్స్ స్పేస్ షటిల్‌లను ప్రారంభించాయని మోదీ చెప్పుకొచ్చారు



# క్వింటాల్ వడ్లు 3 వేలకు కొనాలె



**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో గత మూడు నాలుగు రోజుల నుంచి అకాల వర్షాలు కురుస్తున్నాయి. దాంతో చాలా జిల్లాల్లో పంట నష్టం వాటిల్లుతోంది. కోతకు వచ్చిన పంటలు నేలరాలిపోతున్నాయి. దీంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారు. రైతులను ఆదుకోవాలని ప్రతిపక్షాలు కూడా డిమాండ్ చేస్తున్నాయి. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రైతులను ఆదుకోవాలని ట్వీట్ చేశారు. ఈ నేపథ్యంలో పంట నష్టపోయిన రైతులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. బుధవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలో ఆయన పర్యటించారు. గూడూరు, వెంకటాద్రిపాలెం గ్రామాలలో కొత్తగా నిర్మించిన ఆలయాలలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పంట నష్టాన్ని అంచనా వేసి పరిహారం ఇస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఎవరూ అధైర్య పడొద్దని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని చెప్పారు. ధాన్యానికి మద్దతు ధర చెల్లించాలని వ్యాపారులకు సూచించారు. రైతులను మోసం చేసి కనీస మద్దతు ధర ఇవ్వకుంటే రైస్ మిల్లులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే, అధికారులు చెప్పినా తీరుమారని మిల్లర్లపై చర్యలు తీసుకుంటామన్నారు.

అవసరమైతే రైతుల నుంచి వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని అన్నారు. రాష్ట్రంలో రైతులకు అన్యాయం జరిగితే సహించేదే లేదని మంత్రి స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏపీ సీఎం జగన్ దగ్గర మోకరిల్లి కృష్ణా, గోదావరి జలాలను ఏపీకి ధారాదత్తం చేసిందని ఆరోపించారు. దక్షిణ తెలంగాణకు మాజీ సీఎం కేసీఆర్ నాశనం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తామని వెల్లడించారు. మరోవైపు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో అకాల వర్షం రైతులను నిండా ముంచింది. వడగళ్లు, గాలులతో కూడిన వర్షానికి చేతి కొచ్చిన పంటలు నేలరాలాయి. ఇక సిరికొండ మండలంలోని లఖంపూర్ గ్రామంలో రేకులు కొట్టుకు పోయి గాలికి పంట నేలరాలింది. రాంపూర్ గ్రామంలో జొన్న, మొక్క జొన్న, గోధుమ, పంటలు గాలికి నేలకొరిగాయి. కొమురం భీం జిల్లా బెజ్జూర్ లో భారీ వర్షంతో కల్లాల్లోని మిర్చిపంట తడిసిపోయింది. కొమురం భీం జిల్లా బెజ్జూర్ లో 72.8 మీ మీ వర్షపాతం నమోదైంది. లోనవెల్లి లో 39.5 మీ మీ. ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ లో 29.5 మీ.మీ వర్షపాతం నమోదైంది.



# విద్యార్థుల చదువు దేశానికి వెలుగు

- మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ శ్రీ వాణి.

**వనపర్తి,విశాలభారతి:** విద్యార్థులను పిన్నవయసు నుండే చదువులో రాణిస్తే దేశానికి వెలుగునిస్తారని మహిళ సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ శ్రీవాణి అన్నారు. బుధవారం మహిళా సాధికారత ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు బేటి బచావో.. భేటీ పడావో కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఆడపిల్లలను మగ పిల్లలతో సమానంగా చదివించి ఉద్యోగ అవకాశాలు కలిగే విధంగా ఎదగనిస్తే వారు ఇంటినే కాకుండా రాష్ట్రాన్ని దేశాన్ని పాలించే వారిగా తయారవుతారనీ మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ శ్రీ వాణీ అన్నారు.వనపర్తి మండలం పెద్ద గూడెం గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు బేటి బచావో బేటి పడావో అవగాహన కల్పించారు. ప్రతి ఇంట్లో ఆడపిల్ల ఉండడం వల్ల ఆ ఇల్లు చాలా అందంగా ఉంటుందనీ పేర్కొన్నారు. గ్రామంలో బాల్యవివాహాలు, బాల కార్మికులు, ఎవరైనా చిన్నవయసులోని పిల్లలను ఇబ్బందులకు గురిచేస్తే 1098, మహిళలకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఏ సమయంలోనైనా 181, వృద్ధులకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు 14567 ఈ టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం అందించాలని వారు తెలిపారు. సమాచారం అందించడం ద్వారా ఒక వ్యక్తిని ఒక కుటుంబాన్ని సమస్యల్లో నుంచి బయట వేసిన వారు అవుతారని అన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎలాంటి సందేహాలు, భయ పడాల్సిన అవసరం లేదని కళాజాత కళాకారుల బృందంలోనీ కృష్ణ, సువర్ణ, రాధ ఆట పాటలతో వారు అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం సభ్యులు సలోమి, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిట్రసి సుమ, ఉపాధి హామీ కార్మికులు ఉపాధి హామీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర అభివృద్ధికై ఈటెల కృషి విశేషం

- ఆంజనేయులు ముదిరాజ్
- ఓయూలో ఈటెల జన్మదిన వేడుకలు

**సికింద్రాబాద్, విశాలభారతి:** బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలను ఆర్ట్స్ కళాశాల ఎదుట బుధవారం ముదిరాజ్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా.లక్ష్మి ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో అయిన ఉద్యమ స్ఫూర్తితో ముందుకు పోయారని అన్నారు. రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత సామజిక తెలంగాణ కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం విశేష కృషి సేవాలు అందించారు అన్నారు.కారోన సమయంలో అయిన మొక్కవోని దీక్ష పట్టుదలతో ముందుకు సాగారన్నారు. రానున్న రోజుల్లో ఈటెల రాజేందర్ కు అండగా ఉంటామని ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మి ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు.కార్యక్రమంలో ముదిరాజ్ విద్యార్థులు పాల్గొన్నారు.



# CAS విడుదలకై రిజిస్ట్రార్ కు వినతిపత్రం

**సికింద్రాబాద్, విశాలభారతి:** 2023 డిసెంబర్లో విడుదల కావాల్సిన క్యారియర్ అడ్వాన్స్డ్ స్కీమ్ ( CAS ) ను విడుదల చేయాలని వివిధ విభాగాలకు చెందిన ఆచార్యులు ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్టార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణకి వినతిపత్రం అందజేశారు. ఇటీవలనే జేఎన్టీయూ సి ఎ ఎస్, విడుదల చేశారని , కనుక ఉస్మానియాలో కూడా సి ఎ ఎస్ విడుదల చేయటం వల్ల వివిధ విభాగాలకు చెందిన సుమారు 30 మంది సహా ఆచార్యులు పొందుతారని సానుకూల దృష్టితో ఆలోచించి , CAS విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రో. బి.రవీందర్ రెడ్డి, డా.కొండ నాగేశ్వర్ రావు, డా.ఎస్. రవి, డా. హిమబిందు, డా.నమ్రత బగ్డే, ప్రొపెసర్స్ పాల్గొన్నారు.



# వాల్టా చట్టానికి తూట్లు

- ఇష్టరాజ్యంగా బోర్లు
- అడుగంటుతున్న పోతున్న భూగర్భ జలాలు
- మల్లాపూర్ వెంకటరమణ కాలనీలో బోరు సీజ్



**నాచారం,విశాలభారతి:** ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని వెంకటరమణ కాలనీలో వాల్టా చట్టానికి వ్యతిరేకంగా ఇష్టరాజ్యంగా బోర్లు వేస్తున్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఏకంగా రోడ్డుపైనే బోర్లను వేస్తున్నారు. విషయం తెలుసుకున్న ఉప్పల్ రెవెన్యూ అధికారులు ఆర్ఐ సుధా,జూనియర్ అసిస్టెంట్ వెంకన్న బోర్ వేస్తున్న ప్రాంతాన్ని పరిశీలించి బోర్ ను సీజ్ చేశారు. అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా బోర్లు వేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించలేదని హెచ్చరించారు.

# ఎడ్యుకేషన్ కళాశాల జాబ్ మేళా

**సికింద్రాబాద్, విశాలభారతి:** కాలేజ్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ ఆంధ్ర మహిళ సభలో ఏప్రిల్ 2న జాబ్ మేళాల నిర్వహిస్తున్నట్లు కళాశాల అధికారులు ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో అనేక ప్రముఖ ఇంటర్నేషనల్, మరియు స్టేట్ బోర్డ్ స్కూల్స్ పాల్గొంటున్నాట్లు పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాకు బి.ఈడి ,బి.ఈడి స్పెషల్ ఎడ్యుకేషన్ ,పీ.జీ .డిప్లమా ఈసీఈ మరియు ఎం.ఈడి కోర్సులను పూర్తి చేసిన విద్యార్థులు (స్త్రీలు/పురుషులు) అర్హులు , ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు.



# పేదలకు చీరల పంపిణీ

**మందమర్రి టౌన్, విశాలభారతి:** పట్టణ మున్సిపాలిటీ పరిధిలోనే ఊరు మందమర్రి గ్రామంలో మా ఊరు సేవా సంఘం ఆధ్వర్యంలో నిరుపేదలకు చీరలు పంపిణీ చేశారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండి ఇబ్రహీం, అధ్యక్షులు పెద్ది రాజన్న ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి టిపిసిసి సభ్యుడు నూకల రమేష్ ముఖ్య అతిథిగా హాజరై 35 మంది నిరుపేదలకు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా నూకల రమేష్ మాట్లాడుతూ ప్రతి నెల మా ఊరు సేవా సంఘం ఆధ్వర్యంలో పేదలకు సేవ చేయడం అభినందనీయమని, ఇటువంటి సేవా కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ఎండీ ముజాహిద్, పాలమాకుల భీంసేన్, గిరి, పెద్ది భార్గవ్, మేసినేని అరుణ్, పల్లె మహేందర్, పృథ్వి, యాదగిరి పాల్గొన్నారు.

# అంతులేని జాప్యం

- మున్సిపాలిటీలో పేరుకుపోయిన ఆస్తి పన్ను బకాయి కోట్లల్లో
- ఆర్థిక సంవత్సరం ముగిసేందుకు పది రోజులే గడువు
- వడ్డీ రాయితీ ప్రకటనకు స్పందన అంతంతే
- అధికారుల తీవ్రమైన నిర్లక్ష్యానికి పన్ను బకాయి ఒక కారణం
- అధికారులకు, పాలక వర్గానికి పట్టని ఆదాయపు పన్ను బకాయి
- దశాబ్ద కాలంగా రెడ్ నోటీసులకే పరిమితం చర్యలు తీసుకోవడంలో విఫలం



**వనపర్తి, విశాలభారతి:** పురపాలక సంఘం పరిధిలో అభివృద్ధి, నిర్వహణ ఆయా సంస్థలకు వచ్చే ఆదాయంపైనే ఆధారపడి ఉంటుంది. కానీ వనపర్తి మున్సిపాలిటీకి ఆస్తి పన్నులే ప్రధాన ఆదాయ వనరు కాగా.. అధికారులకు గానీ, పాలకవర్గానికి గానీ ఇవేమీ పట్టట్లేదని చెప్పాలి. ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా 90% నుంచి 90 శాతం వరకు పన్నులు వసూలు చేయడం ఆనవాయితీ. అయితే ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి వనపర్తి మున్సిపాలిటీలో పనిచేస్తున్న అధికారులు, బిల్ కలెక్టర్లు , వారి సహాయకులు ఆస్తి పన్నులు, నాళాల బిల్లులు, ట్రేడ్ లైసెన్స్ ల బిల్లులు, పలు రకాల మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయ వనరుల్లో 100 శాతం పూర్తి చేయాలన్న లక్ష్యాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడం అధికారుల అలసత్వమే అని ప్రజలు భావిస్తున్నారు. ఆర్థిక సంవత్సరం దగ్గర పడుతున్న తరుణంలో వేగవంతం చేసి ఆస్తి పన్ను వసూలు చేయాలని లోకల్ బాడీ కలెక్టర్, జిల్లా కలెక్టర్ పలుమార్లు సమీక్ష నిర్వహించిన వారి మాటలను సైతం పెడచెవి పెట్టి. సిబ్బంది యదేచ్ఛగా కాలయాపన చేస్తున్నారే గానీ మున్సిపాలిటీ కి రావాల్సిన ఆదాయంపై చిత్తశుద్ధి లేదని ఇట్టే అర్థమవుతుంది. ఇంకా కోట్లల్లో పేరుకుపోయిన మొండి బకాయి వసూలు చేసేందుకు కసరత్తు చేపట్టినప్పటికీ మిగిలిన 10 రోజుల్లో ఏ మేరా పన్ను వసూలు చేస్తారన్నదానిపై ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**పన్నువసులకు ప్రణాళిక లోపమే కారణమా...**

మున్సిపాలిటీలో ఆస్తి పన్ను వసూలు చేసేందుకు ముందస్తుగా ప్రణాళికలు రూపొందించుకుని అధికారులు పనులు వసూలు చేస్తారు. జనవరి నుంచి వసూళ్లపై ప్రత్యేక దృష్టి బకాయిదారులకు రెడ్ నోటీసులు జారీ చేస్తారు. కానీ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఏడాది పలు కారణాల రీత్యా పన్నువసులపై శ్రద్ధ కనబరచలేదని తెలుస్తుంది. గతేడాదిలో ఆర్థిక సంవత్సర ముగిసే వరకు 59 శాతం వసూలు చేశారు. ఏడాది ఇప్పటికే 49% పన్ను వసూలు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. రెండుసార్లు పన్ను వసూళ్లకు సంబంధించి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, లోకల్ బాడీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏడు కోట్ల యాభై లక్షలు వసూలు చేయాలని లక్ష్యం పెట్టుకున్నప్పటికీ, మూడు కోట్ల 68 లక్షలు వసూలు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. సింహభాగం మొండి బకాయిలో పెరిగిపోవడంతో అధికారులు ఎలా వసూల్ చేయాలని తల పట్టుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ అధికారులు నిర్జిత సమయంలో పన్ను వసూళ్లు చేయకుండా పది రోజుల్లో వసూలు చేస్తామని , లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రయత్నాలు చేస్తామని అనడం గమనార్హం. ఈ మధ్య కాలంలో కమిషనర్లు బదిలీల కారణం ఒకటైతే... మున్సిపల్ పాలకవర్గం పట్టించుకునే స్థితిలో లేకపోలేదు. మున్సిపాలిటీని గాడిలో పెట్టే ప్రయత్నంలో పూర్తిగా విఫలం అవుతున్నారనే చెప్పాలి. కొద్ది రోజుల క్రితం పన్ను వసూలను వేగవంతం చేయాలని ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన గ్రూపులుగా విభజించి పన్ను వసూళ్లకు పంపిస్తే సిబ్బంది పన్నులు వసూలు చేస్తున్నట్లు ఫోటోలకు ఫోజులిస్తూ సంబంధిత గ్రూపులో పోస్ట్ చేసి వ్యక్తిగత పన్నుల్లో నిమగ్నమైనట్లు వినికిడి. మున్సిపాలిటీ పాలన వ్యవస్థ అస్తవ్యస్తం అనడానికి ఎలాంటి అతియోశక్తి లేదని చెప్పాలి.



పన్నులు కట్టించుకుంటున్న ఆర్వో అనిల్

**అనుకున్న లక్ష్యాన్ని చేరాలంటే..**

జిల్లాలో మొదటగా ఏర్పడిన వనపర్తి మున్సిపాలిటీకి ఈ ఏడాది ఆదాయం సమకూర్చే విషయంలో అంతగా కలిసి రాలేదని చెప్పాలి. అధికారుల ప్రణాళికలు , సూచనలు లేకపోవడం వల్ల బిల్ కలెక్టర్లు, వారి సహాయకులు ఇష్టానుసారంగా "" కలెక్షన్ కి వచ్చాం.. వచ్చినంత ఇచ్చాం.."" అన్నట్టుగా వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. మున్సిపాలిటీని గాడిలో పెట్టే అధికారులు, పాలకవర్గ సభ్యులు అనుకున్న విధంగా వ్యవహరించకపోవడం ఒక కారణం అని చెప్పాలి. వనపర్తి మున్సిపాలిటీ చరిత్రలో పన్ను వసూలు చేసే విషయంలో 90% వసూలు చేయలేని స్థితిలో సిబ్బంది ఉన్నారంటే వారి పని తీర్పు అద్దం పడుతుంది.

### మొండి బకాయిదారులపై చర్యలు తీసుకుంటాం.



దశబ్ద కాలంగా పన్ను ఎగ్గొట్టిన వారిపై, లక్షల్లో పేరుకుపోయిన పన్ను బకాయి దారులకు రెడ్ నోటీస్ ఇవ్వడంతో పాటు ఆస్తులు కూడా జప్తి చేస్తాం , 2019 మున్సిపల్ చట్టం ప్రకారం ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని తప్పక చర్యలు తీసుకుంటాం. మొండి బకాయి దారులు 90% రాయితీని సద్వినియోగం చేసుకోవాలని ప్రచారం చేస్తున్నాం. లేనియెడల శాఖపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుంది.

**- మున్సిపల్ కమిషనర్**
**మైస పూర్ణచందర్, వనపర్తి.**

# హైకోర్టులో పోచారం భాస్కర్ రెడ్డికి చుక్కెదురు

**ఆర్మూర్,విశాలభారతి:** నిజామాబాద్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మెన్ భాస్కర్ రెడ్డి కి చుక్కెదురైంది. బుదవారం హైకోర్టులో వేసిన పిటిషన్ ను తోసిపుచ్చింది ఈ నెల 5న డీ సి సి బి కి 15మంది డైరేటర్లు అవిశ్వాస తీర్మానం నోటీసు ను డి సివో కు అందజేశారు,ఈనెల 21న అవిశ్వాసం పై ఓటింగ్ ప్రక్రియ ఉండునున్నట్లు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ప్రకటన చేశారు.దీంతో పోచారం భాస్కర్ రెడ్డి పదవి కోల్పోవడం ఖాయమైంది.ఇప్పటికే డి సి సిబి ఛైర్మెన్ పదవి కోసం క్యాంపు రాజకీయాలు నడుస్తున్నవి వారు నేరుగా గురువారం అవిశ్వాస పరీక్ష జరిగి కేంద్రానికి చేరుకోనున్నారు, ఈ తరుణంలో నిజామాబాద్ డి సి సి బి పీఠం కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమైంది.





నాగలుగిద్ద మండలంలోని షాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన బొంగుండేశ్వర విగ్రహం బుధవారం ఉమ్మడి జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్ కుమార్ షట్కర్ ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు ఆయనకు శాలువాతో సన్మానించి బొంగుండేశ్వర చిత్రపటాన్ని అందజేశారు .ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శంకరయ్య స్వామి,మాణిక్ రావు పటెల్ , జగ్గుపాటిల్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తిరుమలనాథ స్వామి రథోత్సవం

**చిట్యాల,విశాలభారతి:** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో స్వయంభు శ్రీ భూ సమేత తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరి రోజు స్వామివారి రథోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున హోమం కార్యక్రమం నిర్వహించి స్వామివారి ఉత్సవ విగ్రహాలను రథంపై తీసుకెళ్లి చక్రస్నానం చేయించి తిరిగి సాయంత్రం ఊరేగింపుగా గ్రామంలోని శివాలయానికి తీసుకొని రావడం జరిగింది. ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ఆలయ చైర్మన్ ఓర్సు రాజకుమార్, మాజీ ఏంసి చైర్మన్ కాటం వెంకటేశం, సింగిల్ విండో డైరెక్టర్ ఏదుల్లా రంజిత్ రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ తెలుసూరి సైదులు, నూతి వెంకటేశం, నీలకంఠం నరేష్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు వివిధ హోదాలలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పిల్లలమర్రిలో వైభవంగా ప్రారంభమైన అధ్యయనోత్సవాలు

**సూర్యాపేట, విశాలభారతి:** మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో బుధవారం అధ్యయనోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. యాజ్ఞాచార్యులు మరింగంటి వరదాచార్యుల ఆధ్వర్యంలో తొలక్కం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రాజబాబు రెడ్డి, వంశపారంపర్య ధర్మకర్త ఉమ్మెంతల హరిప్రసాదరావు, అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు, డైరెక్టర్లు చెరుకుపల్లి కృష్ణయ్య, మంగపండ్ల మల్లికార్జున్, కుమ్మరికుంట్ల జానయ్య, చెరుకుపల్లి సైదమ్మ, గంపల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశోధనలో శాస్త్రీయతలపై పెరుగుతున్న అవగాహన

ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు

**శేరిలింగంపల్లి, విశాలభారతి:** ప్రపంచం నిత్యం నూతన సత్యాలను ఆవిష్కరించుకోవడం వల్లనే అభివృద్ధి సాధ్యమని, దీనికి మూలమైంది పరిశోధనలనీ, ఆ పరిశోధనలే మానవాళిని మహోన్నత స్థానానికి తీసుకొని వెళుతున్నాయని హెచ్ సియు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఆంధ్ర ప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, అనంతపురం వారు బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక అతిథి ఉపన్యాసంలో భాగంగా హెచ్ సియు నుండి ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి అంతర్జాలం ద్వారా ప్రసంగించారు. కొత్తగా ఏర్పడిన ఆ విశ్వవిద్యాలయంలో తెలుగు చదువుతున్న విద్యార్థులకు 'పరిశోధనమెళకువలు' అనే పేరుతో పరిశోధన పట్ల అవగాహన కోసం ఈ ఉపన్యాసాన్ని ఏర్పాటు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు డా.గరికపాటి గురజాడ తెలిపారు. ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు తన ప్రసంగంలో శాస్త్రీయ విధానమే పరిశోధన అనీ, దాని కోసం ఎంతో అనుభవంతో అందించిన పుస్తకాలు, ప్రసంగాల ద్వారా పరిశోధనల్లోని మెళకువలను గ్రహించాలని అన్నారు. తెలుగులో సాహిత్యం, భాష, జానపద సాహిత్యం, సంస్కృతీచరిత్రలనే విభాగాలుగా పరిశోధనలు జరుగుతుంటాయనీ, భాషా సాహిత్యాల పరిశోధనలకు సమాజమే ప్రయోగ శాల వంటిదనీ ఆచార్య దార్ల వివరించారు. క్షేత్ర పర్యటనలో సేకరించిన సమాచారం ఆధారంగా రూపొందేపరిశోధనలు మౌలికమైన అంశాలను అందిస్తాయనీ, అటువంటివాటిని పరిమాణాత్మక పరిశోధన (క్వాంటిటేటివ్ రీసెర్చ్)లని పిలుస్తారన్నారు. సమస్య పరిష్కారానికి, సత్యాన్వేషణకు క్షేత్ర పర్యటన ద్వారా అనుభవ పూర్వకంగా ప్రయత్నించే పద్ధతి దీని ద్వారా జరుగుతుందన్నారు. భాషలో, సంస్కృతిలో వస్తున్న మార్పుల్ని కనుగొనడానికి పరిమాణాత్మక పద్ధతి ఉపయోగపడుతుందని ఆచార్య వెంకటేశ్వరరావు వివరించారు. అప్పటికే ఉన్న వివిధ సిద్ధాంతాలను, చారిత్రక స్థితిగతులను ఆధారంగా చేసుకుంటూనే జీవిత చరిత్రలను, కావ్య పరిణామాలను, వాటి కార్య కారణాల తాత్విక పరిణామాలను గుణాత్మక పరిశోధన (క్వాలిటేటివ్ రీసెర్చ్) పద్ధతి వల్ల తెలుసుకోవచ్చని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు సోదాహరణంగా వివరించారు. ప్రస్తుతం తెలుగు భాషాసాహిత్యల పరిశోధనల్లో పునర్ వైభవాన్ని పొందటానికి దేశవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో యువకులు అధ్యాపకులుగా ప్రవేశించటంతో తెలుగు పరిశోధనలల్లో కొత్త ఆశలు కనిపిస్తున్నాయన్నారు. సైన్స్, సామాజిక శాస్త్రాలలో జరిగే పరిశోధనల మాదిరిగానే తెలుగు భాషా సాహిత్య రంగాలలో కూడా శాస్త్రీయంగా జరగాలనే తపనతో శైలీ పత్రాలను అనుసరించడం, పరిశోధన పత్రం/సిద్ధాంత గ్రంథాన్ని రాసే పద్ధతులపై ప్రత్యేక శిక్షణను తీసుకోవడం వంటివన్నీ అన్ని విశ్వవిద్యాలయాల్లోనూ కనిపించడం మంచి పరిణామమని ఆచార్య దార్ల పేర్కొన్నారు. హెచ్ సియు, ఉస్మానియా, యోగి వేమన, ఆంధ్ర, ఢిల్లీ, మద్రాసు, కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయాల్లో ఈ మధ్య తెలుగు పరిశోధనలపై సదస్సులు, వర్క్ షాపులు, ప్రత్యేక ఉపన్యాసాలు జరుగుతున్నాయని, అది తెలుగు పరిశోధనకు శుభపరిణామమని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. పరిశోధక విద్యార్థులు వివిధ అంశాలపై చర్చించి, తమకు వచ్చిన సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు డా.బత్తుల అశోక్ కుమార్ స్వాగతం పలికి, వందన సమర్పణ చేశారు.



# అక్రమ కట్టడాలు కూల్చివేత

**రెవెన్యూ అధికారులు**

**విశాల భారతి,కీసర :** చీర్యాల గ్రామంలో బుధవారం అక్రమ కట్టడాను రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. సర్వే నంబర్ 59 లో కొందరు అక్రమ కట్టడాలు నిర్మించారు. కీసర తహశీల్దార్ తన రెవెన్యూ సిబ్బందితో కలిసి జేసిబి సహాయంతో అక్రమంగా నిర్మించిన ఇండ్లను కూల్చి వేశారు.ఈ సంధర్భంగా కీసర తహశీల్దార్ అశోక్ మాట్లాడుతూ ఎక్కడైనా ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలు కడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు.





# రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపిచండి

**కూకట్ పల్లి, విశాలభారతి:** బీఆర్ఎస్ గత పదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధిని చూసి పార్లమెంటులో తన వానిని వినిపించేందుకు రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపంచాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కూకట్ పల్లి నియోజకవర్గం వేల కోట్లతో అభివృద్ధి చేశామని తెలిపారు. ఎక్కడ ఎటువంటి సమస్య ఉన్నా ఆనాటి మంత్రి కేటీఆర్ వెంటనే స్పందించి నిధులు విడుదల చేసి అభివృద్ధికి సహకరించారని, దీనికి కృతజ్ఞతగా అందరం కలిసి తిరిగి రాగిడి లక్ష్మా రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం డివిజన్ స్థాయి కార్యకర్తల సమావేశాలకి రూపకల్పన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నిర్మాణ పనుల పేరుతో లక్షల దోపిడీ

- **కూకట్ పల్లి నియోజకవర్గం ఇన్చార్జి బండి రమేష్**



**కూకట్ పల్లి విశాల భారతి :** కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ లో మేఘా ఇంజనీరింగ్ నిర్మాణాలన్నీ నాణ్యత లోపంతో తయారైనవేనని కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టులు కూడా అలాగే కట్టారని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ధ్వజ మెత్తారు. స్థానిక కాముని చెరువు వద్ద నిర్మిస్తున్న ఎస్టీపి పైప్ లైన్ పూర్తి నాణ్యత లోపంతో నిర్మాణం చేస్తున్నారని విమర్శిం చారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు హామీల్లో ఇప్పటికే ఐదు హామీలు అమలు చేశామని, ఆరవ పథకం కూడా త్వరలోనే అమలు చేస్తామని పేర్కొన్నారు, గత 10 సంవత్సరాల టిఆర్ఎస్ పార్టీ హయాంలో ఎమ్మెల్యే స్థానిక కార్పొరేటర్లు చెరువులు కుంటలు ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ తో పాటు ప్రభుత్వ స్థలాలన్నీ కబ్జా చేసి కోట్లకు పడగలెత్తారని విమర్శించారు. ఈ కబ్జాలన్నిటిపై చీఫ్ సెక్రటరీ దాన కిషోర్ దృష్టికి ప్రభుత్వ సలహాదారు వేం సురేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా బుధవారం కూకట్ పల్లి నియోజక వర్గం బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని సేవాలాల్ నగర్, రాఘవేంద్ర నగర్లలో బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. బస్తీల్లో నెలకొన్న సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. జీవో నెంబర్ 58, 59 ద్వారా పేదలు నివసిస్తున్న ఇండ్లను రెగ్యులరైజ్ చేసేందుకు ప్రయత్నిస్తా మన్నారు. అదే విధంగా కొత్త రేషన్ కార్డులను జారీ చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థిని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఆయన ప్రజలను కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో సత్యం శ్రీరంగం, గొట్టుముక్కల వెంకట్రావు, తూము వేణు, నాగిరెడ్డి, శేరి సతీష్ రెడ్డి, గోపిశెట్టి దినేష్ కుమార్, ప్రతాప్ రెడ్డి, కృష్ణ రాజ్ పుత్, ప్రవీణ్, మేకల రమేష్, మహిళ నాయకురాలు పుష్పా రెడ్డి, జ్యోతి, రేష్మ, కృష్ణవేణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలు

**కూకట్ పల్లి, విశాలభారతి :** మాజీ మంత్రి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ జన్మదినోత్సవం సందర్భంగా శామీర్ పేట లో ఆయన నివాసంలో కూకట్ పల్లి నియోజక వర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఈటెలను మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చం అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు మండలి దయాకర్, కొల్లా శంకర్, అన్నపరెడ్డి వెంకటేశ్వరరావు, ఆవుల రంగబాబు మధుసూదన్ రెడ్డి, పులగం సుబ్బు, విజయ్ , సంతోష్, వీర మహిళలు మహాలక్ష్మి, లక్ష్మీ మరియు కూకట్ పల్లి నియోజక వర్గం బీజేపి నాయకులు హరిబాబు, తదితరులు పాల్గొన్నారు




# రైతు ఫిర్యాదుపై ఇరిగేషన్ డిఈ విచారణ

- **సర్వే పూర్తి అయ్యేంత వరకు ఏలాంటి పనులు చేయద్దని సూచన.**

**సైదాపూర్, విశాలభారతి:** సర్వేయర్ తో సర్వే చెయించెంత వరకు ఏలాంటి పనులు చెపట్టవద్దని ఇరిగేషన్ డిఈ సదయ్య, ఏఈలు ఆంజనేయులు తేలిపారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ సమీపంలోని నాల చేరువు నుండి వచ్చె సాగు నీరు రాకుండా కొంతమంది అక్రమంగా అట్టి కాలువను మునివేసి సీసీ రోడ్డు నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారని అదే గ్రామానికి చెందిన పోశెట్టి అజెయ్ కుమార్ అనే రైతు రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. అట్టి ఫిర్యాదు మేరకు ఇరిగేషన్ డిఈ సదయ్య, ఏఈలు అంజనేయులు గ్రామానికి చేరుకోని గ్రామస్థుల సమక్షంలో మొఖపై ప్రాథమిక విచారణ చేసి, కాలువలను పరిశీలించారు.చెరువు నుండి వస్తున్న నీటితో భవిష్యత్లో పంటలు వండుతాయని, ఆట్టి కాలువ మూసివేసి సీసీ రోడ్డు పోస్తే తమకు అన్యాయం జరుగుతుందని పలువురు రైతులు అధికారుల ముందు అవేదన వ్యక్తం చేశారు. ఇరువర్గాలు మాటలు విన్న ఇరిగేషన్ అధికారులు రెవిన్యూ అధికారులచే సర్వే చేసేంత వరకు వెచి ఉండాలని అప్పటి వరకు ఏలాంటి పనులు చేపట్టవద్దని ఇరువురికి తెలియజేశారు.



# స్త్రీనిధి అందేదెన్నడో ..?

**బాల్కొండ,విశాలభారతి:** మహిళలను ఆర్థికంగా చైతన్యవంతుల్ని చెయ్యాలని వారి కళ్ళపై వారు నిలబడేలా స్వయం ఉపాధి కల్పించడానికి ప్రభుత్వం రూపొందిస్తున్న పథకాలు వారి దరి చేరాడంలేదు ముఖ్యంగా వారికి మహిళ సంఘాల సభ్యులకు అపద వస్తె ఆదుకోవడానికి ఏర్పాటు చేసిన స్త్రీ నీది పథకం లక్ష్యం కూడా పట్టణంలో నీరుగారుతుంది. ఓవైపు స్త్రీ నిధి రుణాలు మంజూరు వేగవంతం చేయాలని అధికారులు చెప్పుతున్న రుణాలు మంజూరు ముందుకు సగకపోవడంపై సర్వత్రా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.నిజానికి భీమ్గల్ గ్రామ పంచాయితీ నుండి పురపాలక సంఘంగా మరినక స్త్రీ నిధి రుణాలు మంజూరుకు అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారాని విమర్శలు ఉన్నాయి. నూతనంగా ఏర్పాటు అయిన మహిళ సంఘాలు, నూతనంగా సంఘంలో పేర్లు నమోదు చేసుకున్న మహిళలు స్త్రీ నీది రుణాల కోసం ఆన్లైన్ లో పేరు నమోదు కోసం కొన్ని నెలలు సమయం పట్టిందంటే అధికారులు ఏ పాటి పని చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.స్త్రీ నీది రుణ మంజూరు కోసం మహిళలు మేప్మా అధికారుల చుట్టూ తిరుగాల్సిందే.మహిళ సంఘాల మెప్మా పని చేసే ఏడీఎంసి అధికారి ఎప్పుడు వస్తాడో అని మహిళలు ఎదురుచూస్తూ కూర్చోవాల్సిన పరిస్థితి భీమ్గల్ పట్టణంలో ఉంది. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి స్త్రీ నీది రుణ మంజూరులో ఆలస్యం చేస్తున్న అధికారుల పై చర్యలు తీసుకోవాలని, నిర్దేశించిన గడువులోగా రుణాలు అందించేందుకు అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



# జైపాల్ కు శుభాకాంక్షలు తెలిపిన కొండ విజయకుమార్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర బిసి కార్పోరేషన్ చైర్మెన్ గా ఇటీవల ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు టీపీసీసీ జెనరల్ సెక్రెటరీ సీనియర్ నేత జేరేపేటి జైపాలను హోప్ ఫౌండేషన్ చైర్మెన్, హకీ తెలంగాణ ఆద్యక్షుడు కొండ విజయ్ కుమార్ కలిసి అభినందనలు తెలిపారు.జైపాల్ లాంటి సీనియర్ నాయకులకు ప్రభుత్వంలో భాద్యతలు కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బిసిల సంక్షేమం తో పాటు, అభివృద్ధి కోసం కృషి చేయాలని జైపాల్ తో కొండ విజయ్ కోరారు.ఈ కార్యక్రమంలో రెడ్డి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు

- **మండల కేంద్రంలో కేక్ కట్ చేసి,అన్నదానం.**

**సైదాపూర్, విశాలభారతి:** బిజెపి పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ మంత్రి ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలను బుధవారం కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలో బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈటల అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ వీరఆభిమాని ఈరాల శ్రీనివాస్ మండల కేంద్రంలో కేక్ కట్ చేసి, పండ్లు పంపీణి చేసి అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈరాల శ్రీనివాస్, వెన్కెపల్లి ఎంపీటీసీ సభ్యుడు జంపాల సంతోష్ లు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాష్ట్ర ప్రజల సంక్షేమమం కోసం నిరంతరం పరితపించే వ్యక్తి ఈటల రాజేందర్ అని చెప్పారు. భవిశ్యత్ లో ఈటల రాజేందర్ ఎంతో ఉన్నతస్థాయికి ఎదగాలని, అన్ని వార్గల ప్రజలకు వారి సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. బిజెపి పార్టీని రాష్ట్రం లో మరింత భివృద్ధి పరిచాలని వారు కోరారు. రాబోయె లోక్ సభ ఎన్నికల్లో ఈటెల రాజేందర్ అత్యధిక మోజార్టీతో గెలువబోతున్నారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీ సభ్యులు జంపాల సంతోష్, నాయకులు నెల్లి శ్రీనివాస్,నీర్లా సతీష్, బైరవేని శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ శంకర్, ఎడబోయిన నరేష్, నెల్లి సంపత్, చలివేరి రాజు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.


# చంద్రారెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**వనపర్తి, విశాలభారతి:** పెద్దమందడి మండల పరిధిలోని దొడగుంటపల్లి గ్రామంలో వచ్చే నెల 3న మాజీ సర్పంచ్ కుప్పిరెడ్డి వరలక్ష్మి భర్త కుప్పిరెడ్డి చంద్రారెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నట్లు ఆయన కుమారుడు కుప్పిరెడ్డి అశోక్ రెడ్డి తెలిపారు. ఓపెన్ టూ ఆల్ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ 2వ తేదీ వరకు టోర్నమెంట్ లో పాల్గొనే జట్లు రూ.7వేలు ఎంట్రీ ఫీజు చెల్లించి జట్టు పేరు నమోదు చేసుకోవాలని , అదే రోజు డ్రా తీయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రథమ విజేతకు షీల్డ్తో పాటు రూ.లక్ష పదివేల నగదు , రెండవ విజేతకు షీల్డ్ , రూ.70వేల నగదు బహుమతి ఇవ్వనున్నట్లు గ్రామానికి చెందిన ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు తెలిపారు. టోర్నమెంట్ లో పాల్గొనే క్రీడాకారులకు భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగిందని కుప్పిరెడ్డి అశోక్రెడ్డి, ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు పేర్కొన్నారు.

# బోయిన్ చెరువు అక్రమాల పై ఏం చర్యలేవి

- **బీజేవైఎం నేత కన్నె ప్రకాష్ ప్రశ్న?**
- **కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్ పరిశీలించినా పురోగతి లేదని ఏద్దేవా?...**



**కంటోన్మెంట్,విశాలభారతి:** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్లో బోయిన్ చెరువు పునరుద్ధరణకు పరిరక్షణకు చేపడదామని కాంగ్రెస్ నాయకులు చెప్పడం కంటి తుడుపుకేనా అని బీజేవైఎం సీనియర్ కార్యవర్గ సభ్యుడు కన్నె ప్రకాష్ ప్రశ్నించారు. మంగళవారం ఆయన బోయిన్ చెరువు పరిసరాల్లో విలేకరులతో ఈ సందర్భంగా మాట్లాడుతూ చెరువుల అక్రమాల పై కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని 15రోజుల క్రితం కాంగ్రెస్ నాయకులు బండి రమేష్ చెప్పుకొచ్చారు.ఇవాళ ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలోని హస్మాత్ పేట్ బోయిన్ చెరువు పరిసరాలను ఆకస్మికంగా సందర్శించారు.చెరువు చుట్టు బఫర్ జోన్(ఎఫ్.టి.ల్) పరిధిలోని భూములను సుందరికరణ పేరుతో అమ్ముకొని కోట్లాది రూపాయలను బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ నరసింహ యాదవ్ సంపాదించారని, అదేవిధంగా బిఆర్ఎస్ నాయకులు అమ్ముకున్నట్టుగా తెగిన సాక్షదారాలతో ఆరోపించారు. బోయిన్ చెరువు వాస్తవిక విస్తరణ ఎంత ఉందో, లేదో సర్వే ద్వారా తనకు నివేదిక అందించాలని రెవెన్యూ అధికారులను డిమాండ్ చేశారు. చెరువు చుట్టూ అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేస్తే కనీసం రెవెన్యూ, జిహెచ్ఎంసి అధికారులు చర్యలు తీసుకొనేందుకు కూడా భయపడే పరిస్థితి ఏర్పడింది అని ప్రశ్నించారు. ఏది ఏమైనా బోయిన్ చెరువు అక్రమార్కులను వదిలి పెట్టనని కన్నె ప్రకాష్ అన్నారు.అదేవిధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఎఫ్ టిఎల్లో కట్టిన కాలేజీలు ఏ విధంగా కూల్చారో అలాగే బోయిన్ చెరువు కబ్జాలు చేసిన స్థలాలను పరీక్షించాలని చర్యలు చేపడుతున్న మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఏ విధంగా అధికారులతో కబ్జాలు పై చర్యాకు పాటు పడుతున్నాడు,అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే అధికారులకు ఆదేశాలు ఇచ్చి కబ్జా చేసిన స్థలాల్లో ప్రభుత్వ బోర్డులు ఏర్పాటు చేసి చెరువును కాపాడాలని కన్నె ప్రకాష్ అన్నారు.



# గ్రామాల్లో జోరుగా సీసీరోడ్డు నిర్మాణ పనులు

- **మంత్రి పొన్నంకు ధన్యావాదాలు ప్రజలు ,నాయకులు**

**సైదాపూర్, విశాలభారతి**: కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని ఏ గ్రామానికి వెళ్లిన సీసీ రోడ్డు నిర్మాణం పనులు జోరుగా సాగుతున్నాయి. రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సైదాపూర్ మండలానికి 3కోట్ల రూపాయాలు సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరి చేయటంతో గ్రామాలు అభివృద్ధి బాటలో నడుస్తున్నాయి. వెంకటేశ్వర పల్లే గ్రామంలో 10లక్షల రూపాయాల నిధులతో వైకుంఠ దామంలో సీసీ పోస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు భాషవేని సంపత్, సీనియర్ నాయకులు ఎర్రల్ల శ్రీనివాస్ తెలిపారు. పెరుకపల్లే గ్రామ పరిధిలోని గుడెంలో 15లక్షల రూపాయల విలువ గల సీసీ రోడ్డు పనులు చురుకుగా కోనసాగతున్నాయని కాంగ్రెస్ నాయకులు బత్తుల సంపత్,చల్లురి సదానందం, బత్తుల బాలకృష్ణలు తెలిపారు.గ్రామాల అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు మంజూరి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ నాయకులు, కర్యకర్తలు, అభిమానులు ధన్యావాదాలు తెలియజేస్తున్నారు.

# వైభవంగా అధ్యయనోత్సవాలు

**సూర్యాపేట, విశాలభారతి:** మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో బుధవారం అధ్యయనోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. యాజ్ఞాచార్యులు మరింగంటి వరదాచార్యుల ఆధ్వర్యంలో తొలక్కం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రాజబాబు రెడ్డి, వంశపారంపర్య ధర్మకర్త ఉమ్మెంతల హరి ప్రసాదరావు, అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు, డైరెక్టర్లు చెరుకుపల్లి కృష్ణయ్య, మంగపండ్ల మల్లికార్జున్, కుమ్మరికుంట్ల జానయ్య, చెరుకుపల్లి సైదమ్మ, గంపల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# పుర అభివృద్ధి కోసం ఆశాదీప్ రెడ్డి ఆర్థిక సాయం

- **రూ. 80వేల చెక్కును పుర కమీషనర్ కు అందజేత**

**కల్వకుర్తి, విశాలభారతి:** కల్వకుర్తి పుర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఆశాదీప్ రెడ్డి తన వంతుగా ఆర్థిక సహాయం అందజేశారు.బుధవారం కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, పుర అధ్యక్షుడు ఎడ్మ సత్యంలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం, వారి సమస్యలు తీర్చడానికి తన వంతుగా సహాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, అశోక్, తోటపల్లి అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తాం

- **సేకరణ కొరకు 462 కేంద్రాలు ఏర్పాటు**



**ఆర్మూర్, విశాలభారతి:** వేసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరలోనే ఏర్పాటు చేయనున్నట్లు నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు, ధాన్యం సేకరణ కొరకు మొత్తం 462 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు కొనుగోలు కేంద్రాలను నిర్వహించడానికి అధికారులు సిబ్బందిని సిద్ధం చేసుకోవాలని సూచించారు ఈ వేసంగిలో లక్ష 66, 761 హెక్టార్లలో రైతులు వరిని సాగు చేశారని వివరించారు 11.72 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశారు నిజామా బాద్ జిల్లాలో సహకార సంఘం ఆధ్వర్యంలో417 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు విటి ద్వారా 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని అన్నారు. ఐకెపి ద్వారా 39. మోప్ మా ఆధ్వర్యంలో ఆరు కొనుగోలు కేంద్రాలు కొనసాగుతాయి. కొను గొలు కేంద్రాల్లో ఏ గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.2,203 బి గ్రేడ్ వరి ధాన్యానికి2,183 మద్దతు ధర లభిస్తుంది. రైతులు సద్వినియోగం చేసుకోవాలి.



## భారీగా పట్టుబడ్డ పేలుడు పదార్థాలు

**నల్లగొండ, విశాలభారతి**: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యం లో ఎన్నికల కోడ్ అమలులో భాగంగా జిల్లా ఎస్పీ చందన దీప్తి ఐపీఎస్ ఆదేశాల మేరకు నాగార్జున సాగర్ అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర రాజు అధ్వర్యంలో నాగార్జున సాగర్ సిఐ బీసన్న,ఎస్ఐ సంపత్ లు సిబ్బందితో కలిసి వాహనాలని తనిఖీలు చేస్తుండగా బుధవారం తెల్లవారుజామున 4.30 గంటలకు ఒంగోలు మార్కాపూర్ నుంచి హైదరాబాద్ నార్సింగ్ వైపు వెళ్తున్న AP 02 X 8272 నంబర్ గల వ్యాన్‌ను తనిఖీ చేయగా అందులో ఏటువంటి ఆధారాలు లేని 1450 కిలోల జిలెటిన్ స్టిక్స్, 3000 మీటర్ల పొడవు గల సేఫ్టీ ఫీజ్ మరియు వాహనానికి లైసెన్స్ లేకుండా తరలిస్తున్నట్లు గమనించి వ్యాన్‌తోపాటు డ్రైవర్ నాగేంద్రబాబును అదుపులోకి తీసుకుని విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ లో పేలుడు పదార్థాల చట్టం కింద కేసు నమోదు చేశారు.



## బిజెపిలోకి భారీ చేరికలు

**చౌటుప్పల్, విశాలభారతి:** మండలంలోని పంతంగి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ చెందిన నాయకులు శివ తో పాటు అనేకమంది కార్యకర్తలు బిజెపి పార్టీ మండల అధ్యక్షులు చినుకాని మల్లేశం యాదవ్ సమక్షంలో బిజెపిలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ విధానాలకు ఆకర్షితులై బిజెపి పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు. మూడోసారి కూడా మన దేశ ప్రధానిగా శ్రీ నరేంద్ర మోడీ గారి ప్రమాణ స్వీకార చేస్తారని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దూడల విషయం గౌడ్, గుజ్జల సురేందర్ రెడ్డి, పాలయార్ల జంగయ్య గౌడ్, కౌన్సిలర్స్ పోలోజు శ్రీధర్ బాబు, బత్తుల జగయ్య గౌడ్, దోసపాటి అశోక్, బాతురాజు సత్యం లింగం, 20వ బూతు అధ్యక్షులు శ్యామల మహేష్ పల్చం శేఖర్ నందగిరి శివ అలగంటి నరేష్ శ్యామల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ పిచ్చుకల దినోత్సవం

**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని త్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రపంచ పిచ్చుక (స్పారో) లా దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే విద్యార్థినీ విద్యార్థులకు పిచ్చుకలపై అవగాహన సదస్సు నిర్వహించి ఏ విధమైన ఆహారం, నీరు అందించవలెనో త్రినిటీ విద్యాసంస్థల ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల గారు వివరిస్తూ ప్రత్యేకంగా ఎండాకాలం నందు నీరు అందక అల్లాడుతున్న పక్షులకు మన ఇండ్లలో చిన్న చిన్న పాత్రలలో నీరు ఉంచి పిచ్చుకలకు అనుకూలమైన స్థలంలో ప్రతిరోజు ఉంచాలని వాటి సంతతి నశించకుండా పెంచాలని తల్లిదండ్రులకు, ఇంటి ప్రక్కన ఉన్న ఇండ్లలో కూడా ఈ విధంగా ఆచరించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కె వి బికృష్ణారావు, సమన్వయకర్తలు ,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మతోన్మాదంపై పోరాటం సాగించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి

**చౌటుప్పల్, విశాలభారతి:** మండల కేంద్రంలోని స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవనంలో తిరందాసు గోపి అధ్యయన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన స్టడీ సర్కిల్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గసభ్యులు దోనూరు నర్సిరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి తదనంతరం ఆయన మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ తీరందాసు గోపి చిన్నతనం నుండి విద్యార్థి ఉద్యమంలో యువజన ఉద్యమంలో కీలకపాత్ర పోషించి సిపిఎం పార్టీ నిర్మాణంలో రాష్ట్ర కమిటీ సభ్యునిగా కార్మిక సంఘం నేతగా అనేక ఉద్యమాలు నిర్వహించి పార్టీ క్యాడర్ ను ఉద్యమాల వైపు నడిపించడంలో కీలక పాత్ర పోషించారని వారి ఆశయ సాధన కోసం రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాదంపై పోరాటం సాగించి బిజెపిని ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు, దోనూరు నర్సిరెడ్డి అన్నారు. వీరితో పాటు మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, ఎండి పాషా,గడ్డం వెంకట్, స్టడీ సర్కిల్ బాధ్యులు అవ్వరు గోవర్ధన్, తడక మోహన్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బొజ్జ బాలయ్య, రాగిర్ కిష్టయ్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి,పిఎంపి వైద్యులకు చట్టబద్ధత కల్పించాలి

- వైద్య సంఘాల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ రెడ్డి



**శేరిలింగంపల్లి,విశాలభారతి**: ఆర్ఎంపి,పిఎంపి వైద్యులకు చట్టబద్ధత కల్పించాలని ఆర్ఎంపి,పిఎంపి వైద్య సంఘాల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం హైటెక్ సిటీ,పర్వత్ నగర్ కమ్యూనిటీ హాల్లో టిఆర్పిఎస్,పట్టణ గ్రామీణ వైద్యుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిథిగా వైద్య సంఘాల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ రెడ్డి హాజరై ప్రసంగించారు.హైదరాబాద్ లోని ఒక ప్రముఖ హాస్పిటల్, సౌజన్యంతో సుమారుగా ఈ సమావేశంలో గ్రేటర్ పరిధిలోని 300 మంది డాక్టర్లకు సిఆర్ పి లో శిక్షణ ఇచ్చారన్నారు.హద్దు మీరి వైద్యం చేయకుండా, ప్రాథమిక చికిత్స వరకే,వైద్యం చేసే పేదల పేదోళ్ల డాక్టర్లు ఆర్ఎంపి,గ్రామీణ వైద్యులన్నారు.అనవసరంగా వారిపై విజిలెన్స్,వైద్య శాఖ అధికారులు,గత రెండు మూడు నెలలుగా,తనిఖీల పేరుపై భయభ్రాంతులకు గురిచేసి,ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను తనిఖీలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.గత ప్రభుత్వాలు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి, జీవోలు విడుదల చేసి,బడ్జెట్ కేటాయించి,శిక్షణ తరగతులు, ప్రవేశపెట్టారని గుర్తు చేశారు.గవర్నమెంట్ ఆర్డర్స్ ప్రకారం విధి విధానాలతో కూడిన,శిక్షణా తరగతులు తీసుకొని,ప్రాథమిక సేవ వరకే తెలంగాణ రాష్ట్రంలో, ప్రజలకు, రోగులకు గ్రామీణ వైద్యులు సేవలందిస్తున్నారని తెలిపారు. క్వాలిఫై డాక్టర్లు శిక్షణ ఇచ్చి, ఎక్స్పీరియన్స్ సర్టిఫికేట్ ఇచ్చినా వారే ఇప్పుడు తనిఖీలు,దాడులు చేయడం బాధాకరంగా ఉందన్నారు. పట్టణ గ్రామీణ వైద్యులూ ఇప్పటికీ,ఎప్పటికీ గురువుగా భావించే క్వాలిఫైడ్ డాక్టర్స్ (ఎంబిబిఎస్) ఇలా తనిఖీలు చేయడం సమంజసం కాదు అని అన్నారు.పట్టణ గ్రామీణ వైద్యులు హద్దు మీరీ, మోతాదు మించి, అక్కడక్కడ ఎవరన్నా ఒకరు వైద్య సేవలు అందిస్తే, వైద్యశాఖ, చట్టం, వారి పని వారు చేస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశానికి హాజరైన వారికి ప్రముఖ మెడికల్ ప్రైవేట్ సంస్థ వారిచే ప్రతి ఆర్ఎంపి,పిఎంపి వైద్యునికి ఒక లక్ష యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ, వైద్యం గురించి ఏ ప్రైవేట్ హాస్పిటల్ కు వెళ్ళిన డిస్కౌంట్ కార్డు, రాష్ట్ర అధ్యక్షులు వెంకటరెడ్డి చేతుల మీదుగా దాదాపు 300 మందికి అందించారు.అతి తొందరలో రాష్ట్రంలో ఉన్న వివిధ సంఘాల రాష్ట్ర నాయకులతో హైదరాబాద్ లో (జేఏసీ ) మీటింగ్ ఏర్పాటు చేసి, ముఖ్యమంత్రి,వైద్యశాఖ మంత్రిని,కలసి తనిఖీలు ఆపాలని,శిక్షణా తరగతులు ఇచ్చి,గుర్తింపు చట్టబద్రత కల్పియాలని, సటిఫికెట్స్,ఐడి కార్డ్స్ ఇవ్వాలని కోరుతామన్నారు

## ఘనంగా పోషణ్ పక్వాడ కార్యక్రమం

- అంగన్వాడి సెంటర్ ను సద్వినియోగ పరుచుకోవాలి
- ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత



**మరిపెడ, విశాలభారతి**: వెంకటియ తండా 1 సెంటర్ నందు పోషణ పక్వాడ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంగన్వాడీ సూపర్వైజర్ హాజరై మాట్లాడుతూ , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 9 నుండి 23 వరకు పోషణ పక్వాడ కార్యక్రమం 1000 రోజుల కార్యక్రమం అని ఆమె తెలిపారు. మెటీరియల్ స్థానికంగా దొరికే ఆహార పదార్థాలను సెంటర్లో ప్రదర్శించి ,వీటి గురించి మరియు జీవితంలో మొదటి 1000 రోజులు (గర్భం దాల్చిన నుండి బిడ్డకు రెండు సంవత్సరాలు నిండే వరకు) గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించడం జరిగింది. వెంకటియ తండా 1 టీచర్ గుగులోతూ కవిత మాట్లాడుతూ పోషణ ముఖ్య ఉద్దేశం గర్భిణీలకు శ్రీమంతం అన్న ప్రసన్న అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆమె అన్నారు. గర్భిణులు బాలింతలు పిల్లలు అందరూ ఆరోగ్యంగా ఉండేందుకు,ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆమె తెలిపారు. ప్రతి అంగన్వాడి సెంటర్లో ఈ కార్యక్రమాన్ని జరుపుకోవడం వల్ల సెంటర్లలో నూతన ఉత్తేజాన్ని కలిగిస్తుందని అంగన్వాడీ టీచర్ కూడా ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. పోషక పదార్థాల కల్పన నిరంతరం గృహిణి స్త్రీల యోగక్షేమాలకు బాలింతల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తతో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు అనూష ,దివ్య, బాలింతలు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గూగుల్ రవి నాయక్, తదితరులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో ముందుకు సాగాలి

- స్వయం ఉపాధి తో ఆత్మ సంతృప్తి
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్



**సూర్యాపేట, విశాలభారతి:** యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తూ సమయాన్ని వృథా చేసుకోకుండా స్వయం ఉపాధి రంగాలపై దృష్టి పెట్టాలని రాష్ట్ర ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని నిర్మల హాస్పటల్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన జగన్ డిజిటల్ స్టూడియో ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రఫీ రంగంలో మంచి ఆకర్షణీయమైన ఫోటోలు తీయాలని సూచించారు. మంచి నాణ్యత తో ఆల్బమ్స్, వీడియోస్ అందజేసి వినియోగదారుల మన్ననలు పొందాలన్నారు. ఎంచుకున్న రంగంలో ఉన్నతంగా రాణించాలని ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉంటూ ఫోటోగ్రఫీ రంగంలో ముందుకు పోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంత యువతీయువకుల్లో సృజనాత్మకతకు కొదువలేదని తెలిపారు. స్వయం ఉపాధి రంగంలో ప్రభుత్వాలు అందజేస్తున్న ప్రత్యేక పథకాలు, రాయితీ స్కీంలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కూకుంట్ల లాలు , స్టూడియో నిర్వాహకులు జగన్, మిక్సింగ్ పాషా, జానీ, సురేష్, వేణు, సంజీవ, రవి, శివ సూర్యాపేట పట్టణ ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.

## ప్రజలను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్



**దేవరుప్పుల, విశాలభారతి:** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ధర్నాలు చేసుకుంటూ ప్రజలను ఇబ్బంది పెడుతుందని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి లేగ రామ్మోహన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో జరిగిన సంస్థ గత విషయాలను ప్రజలపై రుద్ది ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం జరుగుతుందని, ధర్నాలు చేయదలుచుకుంటే వారి జిల్లా కార్యాలయంలో గానీ,రాష్ట్ర కార్యాలయంలో గాని చేయాలని, ప్రజలను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, మండల కేంద్రంలోని ప్రజలు దొర పెత్తనానికి అంతం చేస్తే ఇప్పుడు దొరసానొచ్చి ప్రజలను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయడం జరుగుతుందని,ఈ ప్రజల యొక్క పరిస్థితి పెనం నుండి పోయి లొపడ్డట్టు అయిందని, పేద ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని వారు అన్నారు.



## రేషన్ బియ్యం పట్టివేత

**శాలిగౌరారం, విశాలభారతి:** అక్రమంగా డిసిఎం వాహనంలో తరలిస్తున్న 102 క్వింటాళ్ళ రేషన్ బియ్యం ను పోలీస్ లు పట్టుకొని సీజ్ సంఘటన శాలిగౌరారం మండలం చౌల్లగూడెం వద్ద జరిగింది. ఈ సందర్భంగా శాలిగౌరారం మండలం మాదారం గ్రామానికి చెందిన కట్టా ప్రవీణ్, కూల్సోతూ నరేష్‌కు 102 క్వింటాళ్ళ రేషన్ బియ్యం ను విక్రయించాడు. అట్టి బియ్యాన్ని నరేష్ 211 బస్తాలలో నింపి TS 08 UB 5124 నెంబర్ గల డీసీఎం వాహనం లో బుధవారం తెల్లవారుజామున హైదరాబాద్ కు తరలిస్తుండగా మండలం లోని చౌల్లగూడెం స్టేజి వద్ద పోలీసులు పట్టుకొని శాలిగౌరారం పోలీస్ స్టేషన్ కు తీసుక వచ్చారు.సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ R. జ్యోతి శాలిగౌరారం పిఎస్ కు వచ్చి బియ్యంను పరిశీలించి రేషన్ బియ్యంగా గుర్తించారు. శాలిగౌరారం ఎస్ ఐ వాసా ప్రవీణ్ కుమార్ కేస్ నమోదు చేసారు. డి ఎస్ ఎం వాహనం ను సీజ్ చేసి నిందుతులైన కూల్సోతూ నరేష్, కట్టా ప్రవీణ్ లపై 6ఏ,420 యాక్టు లో కేస్ నమోదు చేసి రిమాండ్ కు పంపారు. కార్యక్రమంలో ఏ ఎస్ ఐ శ్రీనివాసులు,హెడ్ కానిస్టేబుల్ నజీర్ అహ్మద్, రైటర్ సతీష్, శాలిగౌరారం పంచాయితీ కార్యదర్శి విజయ్ కుమార్ ఉన్నారు.



## కృష్ణమూర్తిని తొలగించడం సరైనది కాదు

- దేవర్పుల ప్రధాన చౌరస్తాలో నిరసన

**దేవరుప్పుల, విశాలభారతి:** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి నుండి పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తొలగించడాన్ని నిరసిస్తూ.. దేవరుప్పుల మండల కేంద్రంలోని జనగామసూర్యాపేట ప్రధాన రహదారి చౌరస్తాలో.. నిరసన తెలిపిన పెద్ది వర్గీయులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటి నుండి పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, కార్యకర్తల కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ, ఆనాడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఎన్ని ప్రలోభాలకు ఇబ్బందులకు గురిచేసిన కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేసిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ను అధ్యక్ష పదవి నుండి తొలగించడం సరైన నిర్ణయం కాదన్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి తక్షణమే తమ ఆలోచనను పునరాలోచించుకోవాలన్నారు. లేనియెడల పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## టెక్నాలజీ సెంటర్ నిర్మాణ స్థలం పరిశీలన

**మణుగూరు, విశాలభారతి :** ప్రభుత్వ ఐటిఐలో టాటా టెక్నాలజీ లిమిటెడ్ నిర్మించనున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణం కోసం స్థలాన్ని టాటా కంపెనీ రిప్రెసెంటేటివ్ బసవరాజు బృందం బుధవారం పరిశీలించారు. తెలంగాణ ప్రభుత్వం ఐటీఐ లలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడం కోసం తీసుకున్న నిర్ణయం లో భాగంగా ప్రభుత్వ ఐటిఐ లో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేయడానికి కావలసిన వసతుల గురించి చర్చించారు. రోజురోజుకు పెరుగుతున్న ఆధునిక సాంకేతికతను విద్యార్థులకు అందించాలని లక్ష్యంతో టాటా కంపెనీ తో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అందుకు కావలసిన స్థలం పర్యవేక్షించారు. ఏజెన్సీ విద్యార్థులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఐటిఐ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, మణుగూరు ఐటిఐ ప్రిన్సిపాల్ బి ప్రభాకర్, ట్రైనింగ్ అధికారి జి రవి, ఏటీఓ లు ఎం. శ్రీనివాసరావు, జీవీ కృష్ణారావు, నరసయ్య సిబ్బంది పాల్గొన్నారు.



## పద్మశ్రీ సమ్మయ్యకు ఘన సన్మానం

**దేవరుప్పుల, విశాలభారతి:** అప్పిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాతకమైన పద్మశ్రీ బిరుదుతో సత్కరించిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే నేడు మొదటిసారిగా దేవరుప్పుల మండల కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా మండల తహశీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ హుస్సేన్,ఎంపీడీవో లక్ష్మీనారాయణ,పోలీస్ ఎస్సై ఎమ్.చెన్నకేశవులు,ఉప తహశీల్దార్ నవీన్ కుమార్, ఆర్ఐలు ఆంధ్రయ్య , రాజు, సిబ్బంది,తదితరులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

- తహసీల్దార్ సూర్య నారాయణ



**పినపాక, విశాలభారతి :** మండలంలో ఇసుక అక్రమ రవాణా పై ప్రత్యేకంగా ఉంచామని పినపాక తాసిల్దార్ సూర్యనారాయణ తెలియజేశారు. బుధవారం ఆయన పినపాక తాసిల్దార్ కార్యాలయంలో మాట్లాడారు. పినపాక మండలంలో ఇసుక రవాణా చేసే ప్రాంతాలను పరిశీలించామని అవసరమైన చోట ట్రంచ్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఇసుక రాత్రి వేళల్లో అక్రమ రవాణా చేస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. పోలీస్ శాఖ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిరంతరం తనిఖీలు ఉంటాయన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు ప్రకారం చెక్ పోస్టు ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా అక్రమ రవాణా అరికట్టేందుకు సహకరించాలని కోరారు. ఇసుక అక్రమ రవాణా చేసిన ట్రాక్టర్ లను గుర్తించి కేసులు నమోదు చేశామన్నారు. మన ఊరు మన ఇసుక ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుంటే గ్రామ పంచాయతీలకు సైతం లాభం వస్తుందని తెలిపారు.



# హద్దులను పటిష్టంగా ఏర్పాటు చేయాలి

- జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు

**సూర్యాపేట, విశాలభారతి:** అటవీ భూమి హద్దులను పటిష్టంగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ నందు జరిగిన జిల్లా స్థాయి అటవీ పరిరక్షణ కమిటీ సమావేశంలో అటవి పరిరక్షణ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు మాట్లాడుతూ చింతలపాలెం లో ఉన్న డిస్‌రిజర్వ్ చేయబడిన భూమి, ఫీల్డ్ లో రిజర్వ్ చేయబడిన భూములను గుర్తించి వాటికి సరిహద్దులు పెట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. అటవీ భూములకు హద్దులు లేకపోవడం వలన గ్రామస్తులు అటవీ భూమిని ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని కావున ఫారెస్ట్, రెవెన్యూ, పోలీస్ అధికారులు అటవీ భూముల సంరక్షణ పై తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జాయింట్ కలెక్టర్, రెవెన్యూ, సర్వే అధికారులతో సమావేశం నిర్వహించి అటవీ రెవెన్యూ ప్రాంతాలను గుర్తించి సరిహద్దులను నిర్ణయించాలని కలెక్టర్ తెలిపారు ప్రాంతాన్ని గుర్తించడం ద్వారా క్షేత్రస్థాయిలో సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. కృష్ణ నదిలోని మట్టిని అక్రమంగా తరలిస్తున్న వాహనాలన సీజ్ చేయాలని అట్టి వారిపై తడి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అటవీ, మైనింగ్, రోడ్డు రవాణా, రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. ఇట్టి వారిపై అటవీ హక్కుల చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని అలాగే ఎలాంటి పనులు చెల్లించకుండా అనధికారికంగా నడిచే వాహనాలపై చర్యలు తీసుకోవాలని సూర్యాపేట ఆర్డీవో సురేష్ రెడ్డికి కలెక్టర్ ఆదేశించారు. జాన్ పహాడ్ దగ్గరలో ఉన్న పసుపు బోర్డు అడవి ప్రాంతంలో సాగర్ కాలువకు ఇరువైపులా ఉన్న అటవీ భూములలో సాగర్ నీటిని అక్రమంగా తరలించి అటవీ భూముల ఆక్రమణకు ప్రయత్నిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అటవీ రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు పోలీసుల అధికారుల సహకారంతో భూములను తిరిగి స్వాధీనం చేసుకొనుటకు చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే , జాయింట్ కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, డి టి డబ్ల్యూ ఓ శంకర్, ఆర్డీవో సురేష్ రెడ్డి, జిల్లా మైనింగ్ అధికారి సుధాకర్ రెడ్డి, తాసిల్దార్ టి సురేందర్ రెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# టాను నాయక్ వర్ధంతి సభను అధికారికంగా నిర్వహించాలి

- టాను నాయక్ జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలి
- సేవలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్



**దేవరుప్పుల, విశాలభారతి:** మండల కేంద్రంలోని ధర్మపురం గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు జాటోత్ టాను నాయక్ 74వ వర్ధంతి సభ ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సమావేశానికి సేవలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ శంకర్ నాయక్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సేవలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్, ఉపాధ్యక్షులు పరశురాం నాయక్, సికిందర్ నాయక్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ రఘురాం నాయక్, సేవాఘడ్ పీఠాధిపతి రమేష్ మహారాజ్ ఎస్పీ నాయక్ ప్రొఫెసర్ రాజారాం ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ రాష్ట్రంలో భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దున్నే వారిదే భూమి అని పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు గిరిజన ముద్దుబిడ్డ జాటోత్ టాను నాయక్ వర్ధంతినీ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అలాగే ట్యాంక్ బండ్ పై అలాగే ఆయన జన్మించిన ఊరిలో తాను నాయక్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అదేవిధంగా ఆయన జన్మించిన తండా పేరుని చేంజ్ చేసి అతని పేరు పెట్టాలని అదేవిధంగా ఆయన గురించి పాఠ్యాంశంలో చేర్చాలని ప్రతి గిరిజన తండాలలో సేవాలాల్ మరియు జగదాంబ మాత గుడి నిర్మాణాలు చేపట్టాలని ఆయన అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపు 10 సంవత్సరాల కాలం గడుస్తున్న కూడా ఇప్పటివరకు ధర్మపురం గ్రామంలో పోరాటయోధుడు అయినటువంటి టాను నాయక్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటని వారు అన్నారు. అదేవిధంగా దేశంలో పెరిగిన గిరిజన జనాభా ప్రకారం ఏడు శాతం నుండి 12 శాతానికి గిరిజన రిజర్వేషన్లు పెంచకుండా అగ్రవర్ణ పేదల పేరుతో 10 శాతం పెంచిందన్నారు. గిరిజన తెగల భాషలను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చడం లేదు, తెలంగాణలో పెంచిన 10 శాతం గిరిజన రిజర్వేషన్ జీవో 33 ను 9వ షెడ్యూల్ చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో హాము నాయక్ గారి వారసులు మరియు కుటుంబ సభ్యులు జాటోత్ బాపూజీ రామ్ చందర్ జాటోత్ ఆనంద్ అజ్మీర హరియ సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు బానోతు మహేందర్ భూక్య రాజు విద్యార్థి సేన జిల్లా కార్యదర్శి లావుడియా అనిల్ చౌహాన్, నర్మెట మండల అధ్యక్షులు ధరావత్ రమేష్ నాయక్, ఉపాధ్యక్షులు ధరావత్ బిక్షపతి, సుమన్ తరిగొప్పుల మండల అధ్యక్షులు అల్పతి తదితరులు పాల్గొన్నారు.




# అక్రమ ఇటుకబట్టీలపై చర్యలు తీసుకోవాలి

- రహదారికి దూరంగా బట్టిలను తరలించాలి
- మునిసిపల్ మేనేజర్ కు మరిపెడ గ్రామ యువకుల ఫిర్యాదు

**మరిపెడ, విశాలభారతి**: పట్టణానికి ఆనుకుని రహదారి 365పై రెండు వైపులా ఉన్న బట్టీల్లో అక్రమంగా నిర్వహిస్తున్న వాటిపై చర్యలు తీసుకోవాలని, నిబంధనలను అనుసరించి రోడ్డుకు దూరంగా ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని మరిపెడ గ్రామ యువకులు కోరారు. ఈ మేరకు మరిపెడ మునిసిపల్ కార్యాలయంలో మేనేజర్ కు ఫిర్యాదును అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామానికి సమీపంలో ఇటుక బట్టీలు నిర్వహిస్తుండటంతో పర్యావరణ కాలుష్యం పెరుగుతోందని, తద్వారా పంటలు కూడా సరిగా దిగుబడి రావటం లేదన్నారు. అదే విధంగా బట్టీల నుంచి వచ్చే పొగ, దుమ్ము ధూలి, బుడిదతో రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అయితే పట్టణ శివారులో 365 జాతీయ రహదారి పక్కన పచ్చని పంట పొలాల నడుమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయ క్షేత్రాలను లీజుకు తీసుకొని అక్రమంగా ఇటుకల తయారీ బట్టీలను నిర్వహిస్తున్నట్లు వారు ఆరోపించారు. తొలుత ఒకటి రెండుగా ప్రారంభించి నేడు పదుల సంఖ్యలో బట్టీలు ఏర్పాటు చేశారని దీంతో స్థానికులకు ఇబ్బందులు తలెత్తునతున్నాయన్నారు. ఈ విషయమై పలుమార్లు స్థానిక అధికారులకు విన్నవించుకున్నా రాజకీయ ఒత్తిడులతో సదరు బట్టీల నిర్వహణ కొనసాగుతూనే ఉందన్నారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు, సంబంధిత శాఖా అధికారులు స్పందించి వీటిపై చర్యలు తీసుకోవాలని, సమస్యను పరిష్కరించి మరిపెడ వాసులను కాపాడాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో ఉడుగుల రాజు, గుండగాని నరేష్, ఉప్పల సతీష్, పాకాల రఘురాం, అలవాలా యుగేందర్, అలవాలా ఉపేందర్, షేక్ మీరా తదితరులున్నారు.



# హక్కు పోరాటాలకు సిద్ధం కావాలి

- నెమ్మాది వెంకటేశ్వర్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి

**సూర్యాపేట, విశాలభారతి:** ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్మికోద్యమ నాయకులు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ తిరందాసు గోపి స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గ హక్కులపై చేస్తున్న దాడికి వ్యతిరేకంగా సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఎంవీఎన్ భవన్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా సిఐటియు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ తిరందాసు గోపి 7వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో జరిగిన అనేక కార్మిక సమ్మె పోరాటాలలో ముఖ్యమైన పాత్ర నిర్వహించిన గొప్ప కార్మిక నాయకుడు తిరందాసు గోపి అని కొనియాడారు. కార్మిక చట్టాలను సాధారణ కార్మికులకు వివరించి కార్మిక వర్గాన్ని చైతన్యం చేయడంలో చురుకుగా వ్యవహరించారని అన్నారు. ఆయన లేని లోటు ఉమ్మడి నల్గొండ జిల్లా కార్మికోద్యమానికి తీరనిలోటని అన్నారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నాయకత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. ప్రజల రెక్కల కష్టంతో పెరిగి పెద్దవైన ప్రభుత్వ రంగ సంస్థలను అంగట్లో సర్కులాగా కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గాన్ని చీలికలు పేలికలు చేయడానికి కుల మత ప్రాంతీయ తత్వాలను రెచ్చగొడుతూ భావిద్వేగాలతో రాజకీయాలు చేస్తుందని, వీటికి వ్యతిరేకంగా గోపి స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఈ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని గద్దెదించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వర్గానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని 73 షెడ్యూల్ పరిశ్రమల్లో విడుదల చేసిన కనీస వేతనాలు జీవోలను సవరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు చెరుకు యాక లక్ష్మీ, జిల్లా కమిటీ సభ్యులు వల్లపు దాసు సాయి కుమార్, జె నర్సింహా రావు, వేల్పుల వెంకన్న, చిన్న పంగి నర్సయ్య, బచ్చల కూరి రాంబాబు, వీరబోయిన రవి తదితరులు పాల్గొన్నారు.

# మీడియా సెంటర్ ను ప్రారంభం

- జిల్లా కలెక్టర్ , ఎస్పీ
- ఎన్నికల సమాచారం మీడియా సెంటర్ ద్వారా అందుకోవాలి



**సూర్యాపేట, విశాలభారతి**: పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో కలెక్టరేట్ లోని రూమ్ నెం. జి. 4లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, యస్.పి. రాహుల్ హెగ్డే కలసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసిఎంసి పనితీరుకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, యస్.పి. తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ మాట్లాడుతూ.. పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనలు వంటి వాటిని సకాలంలో ఆమోదిస్తూ, మంజూరు చేయాలని సూచించారు. శాటిలైట్ ఛానెల్స్ లో వచ్చే వార్తలను పూర్తిస్థాయిలో రికార్డు చేయాలని అన్నారు. వార్తా పత్రికలు, ఈపేపర్‌లు, టెలివిజన్ ఛానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్‌లు, సోషల్ మీడియా, మూవీ హౌస్‌లు, సంక్షిప్త సందేశాలు, ఇతర ఆడియోవీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసిఎంసి నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాల్సి ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, అదనపు ఎస్పీ నాగేశ్వర రావు,డిపిఆర్ఓ రమేష్‌కుమార్, డి.ఐ.ఈ. మల్లేశం, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు, మీడియా మిత్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య కేంద్ర్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్య శాఖ అధికారి

**మరిపెడ, విశాలభారతి**: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మహబూబాబాద్ జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఉన్న ఫార్మసీ, లేబర్ రూమ్, వార్డు లు మరియు రిజిస్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రి పరిసరాలు, ఆసుపత్రి పరిశుభ్రంగా ఉంచాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని చెప్పడం జరిగింది. డాక్టర్ కళావతి గారు ఇదే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ గా 9 సంవత్సరాలు పనిచేసారని సిబ్బంది అందరు శాలువా తో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ మానస, సి హెచ్ ఓ శాంత రాణి, ఇంచార్జి డి పి హెచ్ ఎన్ మంగమ్మ, సూపెర్వైసోర్ కృష్ణ, సుధాకర్, సుదర్శన్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ బాలాజీ, సరళ, సోములు తదితరులు పాల్గొన్నారు.



# ఇండ్ల స్థలాలను కబ్జా నుంచి కాపాడాలి

**మోతె, విశాలభారతి :** మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థలాలను కబ్జా చేస్తున్నారని కబ్జాధారుల నుంచి కాపాడాలని కోరుతూ తహశీల్దార్ సంగ మిత్ర కు వినతి పత్రం అందజేశారు అనంతరం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నివాసులు మాట్లాడుతూ 1997 98 సంవత్సరం లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇంటి స్థలం లేని వారిని గుర్తించి ఇవ్వడంతో సుమారు ఇరవై సంవత్సరాలు గడిసిన ఏ ఒక్కరు ఇంటి నిర్మాణం చేయక పోవడం తో ఖాళీ గా ఉన్న స్థలం ప్రభుత్వం వెనకకు తీసుకొని తిరిగి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మించి పేదలకు అప్పగించిన ఇండ్ల ప్రక్కన ఖాళీ స్థలాలను కబ్జా చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసి గ్రామాల్లో ఎంపీఓ ప్రత్యేక దృష్టి

- ఎర్రగుంట వలస ఆదివాసి గ్రామంలో పర్యటించిన ఎంపీఓ

**పినపాక, విశాలభారతి** : గ్రామాలలో ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు ప్రత్యేక దృష్టి సారించారు. బుధవారం పినపాక మండలం ఉప్పాక గ్రామపంచాయతీ ఎర్రగుంట వలస ఆదివాసి గ్రామంలో స్థానిక సెక్రటరీ అరుణ శ్రీ తో కలిసి పర్యటించి అక్కడ సమస్యలు తెలుసుకున్నారు. వలస ఆదివాసి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. అక్కడ గల అంగన్వాడి పాఠశాలను సందర్శించి, ఆ అంగన్వాడి పాఠశాల ఉప్పాక పంచాయతీ పరిధిలో ఉండటంతో అక్కడ బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పంచాయతీ ట్రాక్టర్ సహాయంతో బాలామృతం, పాలు, గుడ్లు తెప్పించి వారికి అందించారు. గ్రామానికి చాలా దూరంలో ఉంటూ వలస ఆదివాసులు పడుతున్న ఇబ్బందులను గమనించారు. అక్కడ ఉన్న మూడు పంపులు సైతం పాడయిపోయి నిరుపయోగంగా ఉన్నాయని వారికి తాగునీరు అందించే ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. ఈ సమస్యపై అటవీ శాఖ అధికారులతో మాట్లాడతానన్నారు. అంగన్వాడీలో చదువుతున్న పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. గ్రామంలో వెంటనే బ్లీచింగ్ పనులు చేపట్టారు. ఇంతవరకు తమ గ్రామాలకు వచ్చిన అధికారి లేదని తమ సమస్యలు వినే నాధుడే లేదని వచ్చిన అధికారికి ఆదివాసీలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అంగన్వాడి టీచర్ సత్యవతి, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు ముడివి రమేష్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా నిఘా పెట్టాలి..!

- కలెక్టర్ తేజస్ నందలాల్



**వనపర్తి,విశాలభారతి:** ఎన్నికల్లో ప్రలోభాలను నిరోధించి పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్ఫోర్స్ మెంట్ బృందాలు పకడ్బందీగా నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీసు, వాణిజ్య పన్నులు, అబ్కారీ, ఆదాయ పన్నులు, ఇంటలిజెన్స్, బ్యాంకు శాఖల అధికారులతో ఎన్ఫోర్స్ మెంట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ...ఎన్నికల్లో ప్రలోభాలను అరికట్టేందుకు ఒక్కో శాఖ పరంగా చేయాల్సిన పనులు, వివిధ శాఖల మధ్య సమన్వయం పై దిశా నిర్దేశం చేశారు.సరిహద్దు ప్రాంతాల్లోని చెక్‌పోస్టులో నిఘా కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, వీఎస్టీ తదితర అన్ని టీములు అప్రమత్తంగా ఉండి తనిఖీలు చేయాలని చెప్పారు. తప్పుడు సమాచారాన్ని, ఫేక్ న్యూస్ లను అరికట్టే దిశగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. చెక్‌పోస్టుల్లో సీజ్ చేసిన వివరాలను ప్రతీరోజు పోర్టల్ అప్లోడ్ చేయాలని అదేశించారు. ఐటీ, వాణిజ్య పన్నులు, ట్రెజరీ సహా అన్ని విభాగాల అధికారులు ఎన్ఫోర్స్ మెంట్ ఏజెన్సీలతో సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. బ్యాంకుల్లో జరిగే లావాదేవీల పై గట్టి నిఘా పెట్టాలని అనుమానిత లావాదేవీలు, 10లక్షలకు మించిన లావాదేవీల పై నిఘా పెట్టాలని బ్యాంకర్లను సూచించారు. అనుమానాస్పద లావాదేవీల సమాచారాన్ని ఐటీ శాఖకు అందించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని సమర్థవంతంగా అమలు చేసి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) యం. నగేష్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో పద్మావతి, డీటీవో, ఐటీ, పోస్టల్, అబ్కారీ, వాణిజ్య పన్నుల శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఆర్మూర్,విశాలభారతి:** నందిపేట్ పట్టణంలో నందికేశ్వర ఆలయంలో ఆర్మూర్ ఎమ్మెల్యేరాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిపారు. నందిగుడి ఆలయ అర్చకులతో అర్చన చేసి ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా కేకులు కట్ చేసి ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నందిపేట్ మండల అధ్యక్షుడు భూతం సాయి రెడ్డి, లింగారెడ్డి ,ఎంపిటిసి రాజు, మాజీ ఎంపీటీసీ గాండ్ల నర్సా గౌడ్, కుందపురం భోజన్న, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు నాగ సురేష్, మండల ప్రధాన కార్యదర్శిలు సాయికుమార్, పటేల్ రాజు, దమ్మాయి సుధాకర్ ,గడ్డం చిన్న రెడ్డి ,గంగాధర్ గౌడ్, గోజూరి నరేందర్, కొత్తూరు ప్రవీణ్, తల్వేద గంగారెడ్డి , ఐలాపూర్ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీలో సామూహిక శ్రీమంతం కార్యక్రమం

**పినపాక, విశాలభారతి** : అంగన్వాడీల్లో పిల్లలకు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందిస్తున్నామని పినపాక సెక్టార్ సూపర్వైజర్ సత్యవతి తెలియజేశారు. బుధవారం పినపాక మండలం బెస్త గూడెం అంగన్వాడి పాఠశాలలో సామూహిక శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సత్యవతి మాట్లాడుతూ గర్భిణీలు తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలు వివరించారు. పౌష్టికాహారం తీసుకుంటే తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని తెలియజేశారు. అంగన్వాడీల్లో అందజేసే గుడ్లు, పాలు తప్పనిసరిగా తీసుకోవాలని తెలియజేశారు. యోగా తప్పనిసరిగా చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి సెక్టార్ అంగన్వాడీ టీచర్ లు, గర్భిణీలు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధితో ముందుకెళ్లాలి

- కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి, విశాలభారతి:** యువత స్వయం ఉపాధితో జీవితంలో మెరుగైన లక్ష్యాలు సాధించాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణంలో బుధవారం నూతన ఎంటర్ప్రైజెస్ షాపు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభా నేపథ్యంలో అందరికీ ఉద్యోగ అవకాశాలు రావడం అసాధ్యమని, యువత తమకున్న నైపుణ్యాలతో స్వయం ఉపాధి కల్పించుకొని జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జావీద్, అశోక్, మహేష్, ముజ్జు, బాబా, పరుశరామ్ తదితరులు పాల్గొన్నారు.



# ‘కన్నప్ప’ కామిక్ బుక్ రిలీజ్

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ ‘కన్నప్ప’ రెండో షెడ్యూల్‌ను ఇటీవలె పూర్తి చేశారన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం తదుపరి షెడ్యూల్‌ను త్వరలోనే ప్రారంభించనున్నారు. వెండితెరను మించిన కొత్త క్రియేటివ్ వెంచర్‌ను ఆవిష్కరించాడు విష్ణు మంచు. తన తండ్రి మోహన్ బాబు పుట్టినరోజు సందర్భంగా మార్చి 19న "కన్నప్ప స్టోరీ బుక్ వాల్యూమ్ 1"ని లాంచ్ చేశారు. ఇది భక్త కన్నప్ప పురాణ కథను కామిక్ రూపంలో చూపిస్తుంది. ఈ వినూత్న ప్రాజెక్ట్ కన్నప్ప కథను తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది. "కన్నప్ప కామిక్ బుక్ వాల్యూమ్ 1" ద్వారా భక్తి, త్యాగం వంటి భావనలు అందరికీ తెలుస్తాయి. ఇందులో కన్నప్ప సాహసం, భావోద్వేగం, ఆధ్యాత్మిక భావనలను చూపించనున్నారు. ఈ కామిక్ పుస్తకంతో విష్ణు మంచు భక్త కన్నప్ప చరిత్రను ఈ తరానికి అందుబాటులో ఉంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. సాంస్కృతిక వారసత్వంతో వినోదాన్ని మిళితం చేయడం ద్వారా, కన్నప్పపై ఆసక్తిని రేకెత్తించడానికి, కన్నప్ప పట్ల భక్తిని ప్రేరేపించడానికి ప్రయత్నించారు. "కన్నప్ప స్టోరీ బుక్ వాల్యూమ్ 1" విడుదల అనేది భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని మాత్రమే కాకుండా, కన్నప్ప కథపై విష్ణు మంచు నిబద్ధతను కూడా ప్రదర్శించింది. ఇన్ స్టాగ్రాంలో DM చేసిన వారికి, వారి చిరునామాను మెసెజ్ చేసిన వారికి ఉచితంగా పుస్తకాలు అందుతాయి. ఈ మేరకు విష్ణు మంచు మాట్లాడుతూ.. ‘ఈ కథ గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని నేను కోరుకున్నాను. కామిక్ పుస్తకం.. సినిమా లానే ఉంటుంది. నేను చదివిన అత్యంత ఉత్తేజకరమైన కథను ప్రపంచానికి తెలియజేయాలనేది నా కల. యువత ఈ కథను, చరిత్రను తెలుసుకోవాలని అనుకున్నాను. మన చరిత్ర, మన మూలాలను తెలుసుకునేలా చేయడంలో ఇది గొప్ప ప్రారంభం అని నేను భావించాను. ఇది నేను డబ్బు కోసం చేస్తున్న పని కాదు. ఈ కథ నా మనసుకెంతో దగ్గరైంది. కన్నప్ప భక్తి భావాన్ని ప్రపంచమంతా తెలుసుకోవాలని అనుకుంటున్నాను’ అని అన్నారు.



# అనుపమకు ఎంత ధైర్యం?

తెలుగు ఫిలిం జర్నలిస్టులను ఎదురు ప్రశ్నించాలంటే చాలా ధైర్యం కావాలి. మీడియా ముందు బెబ్బే అంటే కుదరదు. అయితే అలాంటి ధైర్యం, తెగువ తనకు పుష్కలంగా ఉన్నాయని చెప్పకనే చెబుతోంది అందాల ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్. ఈ భామ ప్రేమమ్ తర్వాత మలయాళంలో నటించిందేం లేదు. పూర్తిగా తెలుగు చిత్రసీమకే తన సమయాన్ని కేటాయించింది. ఇప్పటికే దశాబ్దం పాటు కెరీర్ ని ఇక్కడే విజయవంతంగా రన్ చేసింది. ప్రేమమ్ లో ఎంత క్యూట్ గా కనిపించిందో ఇప్పటికీ అంతే క్యూట్ గా ఉంది ఈ బ్యూటీ. అప్పుడు తన వయసు 19. ఇప్పుడు 29. ఈ విషయాన్ని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో అనుపమ స్వయంగా వెల్లడించింది. అయితే ఇన్నేళ్లలో అనుపమ ఏం నేర్చుకుంది? అంటే.. నటిగా ప్రయోగాత్మక పాత్రల్లో చేసేందుకు వెనకాడటం లేదు. అంతేకాదండోయ్.. జర్నలిస్టులపై ఎదురు దాడి చేసేంత తెగువ కూడా సంపాదించింది. తనను పదే పదే బోల్డ్ గా కనిపిస్తున్నావని, ఎందుకు ఇలా మారావని నిలదీస్తున్న మీడియాపైనే సెటైర్లు వేసేంత తెగవ వచ్చేసింది ఈ క్యూట్ బ్యూటీకి. మార్చి 29న విడుదల కానున్న టిల్లు స్క్వేర్ చిత్రం, డీజే టిల్లకు సీక్వెల్‌గా వస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో అనుపమ పరమేశ్వరన్ తన గ్లామర్‌ను మరో స్థాయికి తీసుకెళ్లింది. ఈ సీక్వెల్‌లో లిల్లీ పాత్రను పోషిస్తుంది. ఓహ్ మై లిల్లీ పాట విడుదల సమయంలో, ఆమె తన బోల్డ్ క్యారెక్టర్ ఎంపికలు.. అల్ట్రా-గ్లామరస్ లుక్ లో కనిపించడానికి కారణాలపై ప్రశ్నలను ఎదుర్కొంది. అయితే అనుపమ తన ఆలోచనలను స్పష్టంగా వ్యక్తం చేసింది. సంకోచం లేకుండా స్పందించింది. ``నేను ఒకే రకమైన పాత్రలు పోషిస్తున్నప్పుడు జర్నలిస్టులు, ప్రజలు నన్ను ఒకే రకమైన పాత్రలకు కట్టుబడి ఉండాలా? అని అడుగుతారు. నేను లిల్లీ వంటి పాత్రలు చేసినప్పుడు, ఇలా మారిపోయావేంటి? అని మళ్లీ అడుగుతారు. నేనేం చేయాలి? ఇంట్లోనే ఉండాలా? అంటూ కొంత అసహనంగా ఎదురుదాడి చేసింది. అనుపమ పరమేశ్వరన్ సూటిగా మాట్లాడుతూ, తాను ఎప్పుడూ ప్రయోగాలు చేయడానికి విభిన్న పాత్రలు చేయడానికి ఉత్సాహంగా ఉంటానని అంది. ఇంతకుముందు కొన్ని పరిమితుల వల్ల అలా చేయలేకపోయానని కూడా అంది. ల్లు స్క్వేర్‌లో అనుపమ పరమేశ్వరన్- సిద్ధు జంట పోస్టర్‌లు, టీజర్‌లకు ఘాటైన కామెంట్లు వచ్చి పడ్డాయి. మునుపటి పాత్రలతో పోలిస్తే ఇప్పటి మార్పును సూచిస్తూ, ఘాటైన ముద్దుల సన్నివేశాలతో బోల్డ్ పాత్రలో నటించడం చూసి తన అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. అనుపమ పరమేశ్వరన్ నటనా ప్రయాణం 2015లో మొదలైంది. మలయాళం చిత్రం ప్రేమమ్ తొలి చిత్రం. అఆ, శతమానం భవతి, హలో గురు ప్రేమ కోసమే, కురుప్, రౌడీ బోయ్స్ సహా పలు క్రేజీ చిత్రాల్లో నటించింది. కార్తికేయ 2 లో తన పాత్రకు మంచి గుర్తింపు దక్కింది. 2022లో 18 పేజెస్ ..బటర్‌ఫ్లై చిత్రాల్లోని నటనకు గుర్తింపు తెచ్చుకుంది. ఇప్పుడు టిల్లు స్క్వేర్ లో బోల్డ్ పాత్రతో యూత్ కి మరింత చేరువవుతోంది.



# ఘనంగా ఆర్ సీ 16 స్టార్ట్

RRRతో పాన్ ఇండియా రేంజ్‌లో సెన్సేషనల్ క్రియేట్ చేసిన గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా.. తొలి చిత్రం ‘ఉప్పెన’తో బ్లాక్ బస్టర్ సాధించిన బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ RC 16 బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఇందులో రామ్‌చరణ్ జతగా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ నటిస్తోంది. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో సినిమా తెరకెక్కుతుంది. బిజినెస్‌లో తనదైన గుర్తింపు సంపాదించుకున్న నిర్మాత వెంకట సతీష్ కిలారుకి సినిమా రంగం అంటే ఎంతో ఆసక్తి. ఆ అభిరుచితోనే ఆయన మైత్రీ మూవీ మేకర్స్ సంస్థతో కలిసి చాలా ఏళ్లుగా ట్రావెల్ అవుతున్నారు. తాజాగా RC 16 వంటి భారీ చిత్రంతో నిర్మాతగా ఆయన పరిచయం అవుతుండటం విశేషం. RC 16 ప్రారంభోత్సవ కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి, స్టార్ డైరెక్టర్ శంకర్, స్టార్ ప్రొడ్యూసర్స్ అల్లు అరవింద్, బోనీ కపూర్, ఎ.ఆర్.రెహమాన్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, జాన్వీ కపూర్, చిత్ర దర్శకుడు బుచ్చిబాబు సానా, చిత్ర సమర్పకులు సుకుమార్, దిల్ రాజు, శిరీష్, సాహూ గారపాటి, రామ్ ఆచంట, ఎమ్మెల్యే రవి గొట్టిపాటి, నాగవంశీ తదితరులు హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి మెగాస్టార్ చిరంజీవి క్లాప్ కొట్టగా బోనీ కపూర్ కెమెరా స్విచ్చాన్ చేశారు. శంకర్ గౌరవ దర్శకత్వం వహించారు. ఏస్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ చేతుల మీదుగా చిత్ర యూనిట్ స్క్రిప్ట్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు బుచ్చిబాబు సానా మాట్లాడుతూ “చిరంజీవిగారికి, మా గురువుగారు సుకుమార్‌గారికి, ఇక్కడకు వచ్చిన పెద్దలందరికీ థాంక్స్. రంగస్థలం సినిమాకు నేను సుకుమార్ గారి దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్ గా వర్క్ చేశాను. నాపై నమ్మకంతో చరణ్‌గారు నాకు అవకాశం ఇచ్చారు. దీన్ని నేను సరిగ్గా వినియోగించుకుంటాను. ఈ సినిమాకు ఎ.ఆర్. రెహమాన్‌గారు మ్యూజిక్ అందిస్తున్నారు. నా రెండో సినిమాకే నా కల నేరవేరుతుందని అనుకోలేదు. అయితే చరణ్‌గారు, సుక్కుగారు, నవీన్‌గారు, రవిగారు, సతీష్‌గారి వల్ల నా కల నేరవేరింది. అందరికీ మంచి సినిమా అవుతుంది. ఈ సినిమా జరగటానికి ప్రధాన కారణం మా గురువుగారు సుక్కుసార్. అందరికీ థాంక్స్” అన్నారు. రామ్ చరణ్ తనదైన పంథాలో ఇప్పటి వరకు చేయనటువంటి డిఫరెంట్ కాన్సెప్ట్‌తో RC 16 సినిమాను చేస్తుండటం విశేషం. ఉత్తరాంధ్ర నేపథ్యంలో జరిగే రూరల్, రా అండ్ రస్టిక్ ఎమోషనల్ జర్నీగా ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో అన్‌కాంప్రమైజ్డ్‌గా రూపొందిస్తున్నారు. RC 16 అనౌన్స్‌మెంట్ వచ్చినప్పటి నుంచి మెగాభిమానులు సినిమా ఎప్పడెప్పుడు స్టార్ట్ అవుతుందా అని ఆతృతగా ఎదురు చూస్తోన్న సంగతి తెలిసిందే. ఈ అంచనాలను మించేలా సినిమా ఉంటుందని ..త్వరలోనే మరిన్ని వివరాలను ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.

# సౌత్ ఇండియా ఫిల్మ్ ఫెస్టివల్‌కు తేజ సజ్జా డాన్స్ పెర్ఫామెన్స్



మార్చి 20, హైదరాబాద్: హైదరాబాద్‌లో జరగనున్న సౌత్ ఇండియా ఫిల్మ్ ఫెస్టివల్ తొలి వేడుకకు ముఖ్య అతిథిగా మెగా స్టార్ చిరంజీవి హాజరు కాబోతున్న సంగతి తెలిసిందే. దీంతో మెగాభిమానులు, సినీ ప్రేమికులు, ప్రేక్షకులు ఈ ఉత్సవం కోసం ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో దక్షిణాది గొప్ప నటుల్లో ఒకరైన లెజెండ్రీ యాక్టర్ మెగాస్టార్ చిరంజీవిపై తనకున్న అభిమానాన్ని చాటుకుంటూ యంగ్ హీరో తేజ సజ్జా అద్భుతమైన డాన్స్ పెర్ఫామెన్స్‌ను ప్రత్యేకంగా చేయనుండటం విశేషం. ఈ సినీ ఉత్సవం మార్చి 22న నోవాటెల్ హోటల్‌లో జరగనుంది. తేజ సజ్జా డాన్స్ పెర్ఫామెన్స్ ఈవెంట్ లో వన్ ఆఫ్ ది హైలైట్ కానుంది. తేజ సజ్జా.. నటుడిగా విలక్షణమైన సినిమాల్లో నటిస్తూ తనకంటూ ఓ ప్రత్యేకమైన స్థానాన్ని దక్కించుకున్నారు. ఈ యువ నటుడు తనదైన అద్భుతమైన ప్రదర్శనతో, భారతీయ సినిమాల్లో చెరగని ముద్రవేసిన చిరంజీవిపై తన ప్రేమను వ్యక్తం చేస్తూ అంకితం ఇస్తున్నారు. వేదికపై చక్కటి హావభావాలతో కళాత్మక ప్రదర్శన చేస్తూ మెగాస్టార్ చిరంజీవికి గౌరవం ఇవ్వాలనేదే తేజ సజ్జా లక్ష్యంగా కనిపిస్తోంది. చిరంజీవిపై ప్రేమాభిమానాలను వ్యక్తం చేస్తూ చేస్తూ అంకితమిచ్చే ఈ డాన్స్ పెర్ఫామెన్స్ చిరంజీవి సినీ ఇండస్ట్రీపై చూపిన ప్రభావం, కలిగించిన స్ఫూర్తిని తెలియజేసేదిగా ఉంటుంది. సినిమా ప్రపంచానికి చిరంజీవి చేసిన సహకారం తరతరాలుగా ప్రేక్షకుల హృదయాల్లో ప్రతిధ్వనిస్తూనే ఉంది.. ఉంటుంది. తెలుగు సినీ ఐకానిక్ అయిన మెగాస్టార్‌పై గౌరవాన్ని వ్యక్తం చేస్తూ తేజ సజ్జా వేదికపై చేస్తున్న ఈ డాన్స్ పెర్ఫామెన్స్ అనేది దక్షిణాది చిత్ర పరిశ్రమలో గొప్ప నైపుణ్యాన్ని, సృజనాత్మకతను సెలబ్రేట్ చేసుకోవటంలో ఉన్న నిబద్ధతను తెలియజేస్తుంది.



# ‘ఆయ్’ ఆకట్టుకుంటోన్న మెలోడి సాంగ్



ఎన్నో సక్సెస్‌ఫుల్ చిత్రాలను అందించిన ప్రతిష్ఠాత్మక సంస్థ GA2 పిక్చర్స్ బ్యానర్ ప్రొడక్షన్ నెం.9గా రూపొందుతోన్న చిత్రం ‘ఆయ్’. ఎనర్జిటిక్ హీరో నార్నే నితిన్, నయన్ సారిక జంటగా నటిస్తున్నారు. అంజి కంచిపల్లి ఈ చిత్రంతో దర్శకుడిగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. టాలెంటెడ్ యంగ్ ప్రొడ్యూసర్స్ బన్నీ, విద్యా కొప్పినీడి ఈ ఫన్ ఎంటర్‌టైనర్‌ను నిర్మిస్తున్నారు. ఆయ్ సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. రీసెంట్‌గా టైటిల్ రివీల్‌కు సంబంధించిన కాన్సెప్ట్ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవటమే కాకుండా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్‌ను రాబట్టుకుంది.. అలాగే ఫస్ట్ లుక్‌కి కూడా మంచి స్పందన వచ్చింది. ప్రమోషన్స్‌లో మరింత వేగాన్ని పెంచుతూ ఈ చిత్రం నుంచి అందరినీ ఆకట్టుకునేలా మెలోడి ఆఫ్ ది సీజన్ అనిపించేలా ‘సూఫియానా..’ అనే పాటను మేకర్స్ విడుదల చేయగా పాట అందరినీ ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం సూపర్ హిట్ పాటలకు కేరాఫ్‌గా మారిన రామ్ మిర్యాల ఈ చిత్రానికి సంగీతాన్ని అందించటం విశేషం. ‘సూఫియానా..’ సాంగ్‌ను రామ్ మిర్యాల, సమీర భరద్వాజ్, రమ్యశ్రీ పాడారు. ప్రముఖ పాటల రచయిత శ్రీమణి ఈ పాటకు సాహిత్యాన్ని అందించారు. చక్కగా అందరికీ అర్థమయ్యేలా ఈ లిరికల్ సాంగ్ ఆకట్టుకుంటోంది.

# ఓం భీమ్ బుష్ ఆడియన్స్ ఖచ్చితంగా చాలా ఎంజాయ్ చేస్తారు: హీరో శ్రీవిష్ణు



హీరో శ్రీ విష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ, 'హుషారు' ఫేమ్ శ్రీ హర్ష కొనుగంటి దర్శకత్వం వహించిన అవుట్ అండ్ అవుట్- ఎంటర్‌టైనర్ 'ఓం భీమ్ బుష్' తో ప్రేక్షకులని ఆలరించబోతున్నారు. వి సెల్యులాయిడ్, సునీల్ బలుసు కలిసి ఈ సినిమాని నిర్మిస్తుండగా, యువి క్రియేషన్స్ సమర్పిస్తుంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. 'ఓం భీమ్ బుష్' మార్చి 22న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో శ్రీవిష్ణు విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. చాలా ఆనందంగా వుంది. ఇందులో చాలా కొత్త పాయింట్, ఐడియా చెప్పడం జరిగింది. ఇప్పటివరకూ ఎవరూ టచ్ చేయని పాయింట్. చాలా సార్లు కొత్త పాయింట్ దొరికినప్పడు ఒకటే జోనర్ కి కట్టుబడి ఉండిపోతాం. అలా ఒకటే జోనర్ కి పరిమితం కాకుండా డిఫరెంట్ గా ప్రజెంట్ చేస్తూ కంప్లీట్ ఎంటర్ టైనర్ గా చేశాం. ఖచ్చితంగా అందరూ ఎంటర్ టైన్ అవుతారు. మేము చెప్పే కొత్త పాయింట్ రివిల్ అయినపుడు ఆడియన్స్ తప్పకుండా ఎంటర్ టైన్ అవుతారు. ఆ సమయానికి కథలో మా పాత్రల పరిస్థితి ఎలా వున్నప్పటికీ సినిమా చూస్తున్న ఆడియన్స్ మాత్రం హిలేరియస్ గా ఎంజాయ్ చేస్తారు. రెండు, మూడు టైటిల్స్ అనుకున్నాం. అందులో ఒకటి ఇంగ్లీష్ లో వస్తుంది. అయితే నేను మాత్రం 'ఓం భీమ్ బుష్' వైపే వున్నాను. ఇది చాలా క్యాచి టైటిల్. చిన్నప్పడు మనం మ్యాజిక్కులు చేయడానికి వాడే మంత్రం( నవ్వుతూ). నిర్మాత వంశీ గారు ఫస్ట్ కట్ చూసి 'ఓం భీమ్ బుష్' పేరే ఫిక్స్ అయిపోదాం అన్నారు. అలా 'ఓం భీమ్ బుష్'నే ఫైనల్ చేశాం. టైటిల్ కి ఇంత మంచి రెస్పాన్స్ రావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. టైటిల్స్ విషయంలో నేను ప్రత్యేక శ్రద్ధ చూపిస్తాను. సినిమాని ముందు ప్రేక్షకుల దగ్గరకి తీసుకెళ్ళేది అదే కదా. పాయింట్ పరంగా చూసుకుంటే 'ఓం భీమ్ బుష్'లాంటి పాయింట్ ఇప్పటివరకూ రాలేదు. ఇందులో మిస్టరీ, థ్రిల్, ఇలా అన్నీ ఎలిమెంట్స్ వుంటాయి. ఇవన్నీ ఎలా వర్క్ అవుట్ అవుతాయో ప్రేక్షలులు చూస్తున్నపుడు తెలుస్తుంది. అయితే ఎంటర్ టైన్మెంట్ పక్కాగా వుంటుంది. మిగతా ఏదున్నా అది బోనస్ అని ఆశిస్తున్నాను. ప్రేక్షకులు కూడా ఎంటర్ టైన్మెంట్ తో పాటు ఇంకొకటి బావుందని అంటారు.

# అరుణ్ ఆదిత్య అప్సర రాణి జంటగా కొత్త సినిమా ప్రారంభం

అరుణ్ ఆదిత్య - అప్సర రాణి జంటగా, వినూత్న సెల్యూలాయిడ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై కృష్ణబాబు దర్శకత్వంలో కొత్త సినిమా ప్రొడక్షన్ నం.1 ప్రారంభోత్సవ కార్యక్రమం ఫిలింనగర్ దైవ సన్నిధానంలో జరిగింది. జస్ట్ ఎంటర్టైన్మెంట్స్ సమర్పణ.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డైరెక్టర్ వి. సముద్ర తొలిషాట్‌కు గౌరవ దర్శకత్వం వహించగా, ప్రముఖ రైటర్ పరుచూరి గోపాలకృష్ణ హీరోయిన్‌పై క్లాప్ కొట్టారు. తొలిషాట్‌కు సంగీత దర్శకురాలు యం యం శ్రీలేఖ కెమెరా స్విచ్చాన్ చేశారు. తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు, మాజీ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కృష్ణబాబు మాట్లాడుతూ.. ''సినిమా ప్రారంభోత్సవం ఒక పండగగా జరగడం సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు ధన్యవాదాలు. ఏప్రిల్ 20 నుంచి 10 రోజుల పాటు షెడ్యూల్ చేస్తాం. సబ్జెక్టు బాగా వచ్చింది. అరుణ్ ఆదిత్య - అప్సర రాణి జంటగా చేస్తున్న ఈ సినిమా ఖచ్చితంగా అందరికి నచ్చుతుంది. త్వరలోనే ఈ సినిమా టైటిల్ అనౌన్స్ చేస్తాం..'' అని తెలిపారు. అప్సరరాణి మాట్లాడుతూ... ''మంచి రోజు మంచి సినిమా ప్రారంభమైంది. సంతోషంగా ఉంది. నా కెరీర్‌కు ఈ సినిమా మంచి హెల్ప్ అవుతుందన్న నమ్మకంగా ఉంది. నాకు అవకాశం ఇచ్చిన ప్రొడ్యూసర్‌కు, డైరెక్టర్‌కు ధన్యవాదాలు..'' అని తెలిపారు.